తీన్మార్
తెలుగు దినపత్రిక

## మన దేశ ఆర్థిక పరిస్థితి పుంజుకునే మార్గం

ఒకవేళ ప్రభుత్వం నేరుగా శ్రామిక ప్రజానీకానికి అందే విధంగా ఖర్చు చేసిందనుకుందాం. అప్పుడు ఆ సొమ్ము మొత్తం శ్రామిక ప్రజానీకం తిరిగి ఖర్చు చేసేస్తారు. వాళ్ళు సరుకులను, సేవలను పొందడానికి ప్రధానంగా ఖర్చు చేస్తారు. ఆ సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని ప్రధాన దేశాలలోకల్లా అతి వేగంగా పెరుగుతోందని మన ప్రభుత్వ అధికారులు అలుపూ, విరామం లేకుండా చెప్తూనే వుంటారు. 2020-21లో మన దేశం అత్యంత దుర్మార్గమైన లాక్‌డౌన్ ను అమలు చేసిన సంగతి గాని, దాని పర్యవసానంగా ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నింటిలోకీ మన దేశమే అత్యంత ఎక్కువ మోతాదులో జిడిపి పతనాన్ని చవిచూసిన సంగతి గాని వారు ఎన్నడూ ప్రస్తావించరు. అలా అతి హీన స్థాయికి పడిపోయిన సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుని అక్కడి నుంచి మన పెరుగుదలను లెక్కించి మన దేశ ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా వృద్ధి చెందుతోందంటూ చెప్పుకుంటున్నారు. లాక్‌డౌన్ కన్నా ముందటి ఏడాది, అంటే 2019-20తో 2021-22 సంవత్సరపు (లాక్‌డౌన్ తర్వాత ఏడాది) జిడిపిని పోల్చి చూస్తే కేవలం 1.5 శాతం మాత్రమే ఎక్కువగా ఉంది. ఇక 2022-23 సంవత్సరపు జిడిపి అంతకు ముందటి ఏడు (2021-22) కన్నా 6.8 శాతం ఎక్కువగా ఉంటుందని ఐఎంఎఫ్ గాని, మన రిజర్వు బ్యాంకు గాని అంచనా వేస్తున్నాయి. అంటే అది 2019-20 కన్నా 8.4 శాతం ఎక్కువ అన్నమాట. మధ్యలో 2020-21 ని పక్కన పెట్టి చూస్తే (అది లాక్‌డౌన్ సంవత్సరం కనుక) 2019-20 నుండి 2022-23 దాకా ఉన్న మూడు సంవత్సరాల కాలంలో ఏడాదికి 2.7 శాతం చొప్పున మాత్రమే మన దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలను నమోదు చేసినట్టు కనిపిస్తుంది. ఈ హీనమైన పెరుగుదల కూడా 2023-24లో కొనసాగే అవకాశాలు లేవు. గత ఏడాది కన్నా తక్కువ స్థాయిలోనే పెరుగుదల ఈ సంవత్సరం ఉండబోతున్నట్టు అంచనాలు సూచిస్తున్నాయి. దాదాపు అన్ని సంస్థలూ 2023-23లో వృద్ధి రేటు గతేడాది కన్నా తక్కువగానే ఉండబోతున్నట్టు తమ తమ అంచనాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ అంచనాలనే చూసుకుంటే భారతదేశం 2022-23లో 6.8 శాతం వృద్ధి నమోదు చేసిందని, అదే 2023-23లో వృద్ధి 5.9 శాతం మాత్రమే ఉండబోతున్నదని తెలిపింది. మన ప్రభుత్వ అధికారులు ప్రకటిస్తున్న వృద్ధిరేటు తప్పుడు ప్రాతిపదికలతో లెక్కించినందు వలన వాటిని ప్రామాణికంగా తీసుకోకూడదని, వాస్తవ వృద్ధి రేటు కన్నా బాగా ఎక్కువగా చూపిస్తున్నారని కేంద్ర ప్రభుత్వానికి గతంలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా పని చేసినవారు తెలిపారు. లాక్‌డౌన్‌తో కుదేలైన మన ఆర్థిక వ్యవస్థ ఆ తర్వాత పడుతూ లేస్తూ ముందడుగు వేస్తోందని, ఇప్పుడు ఆ పరిస్థితి కూడా కొనసాగే అవకాశాలు కనిపించడం లేదని, ఈ ఏడాది వృద్ధిరేటు తగ్గబోతోందని అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పుడు వేస్తున్న అంచనాల కన్నా కూడా ఇంకా తగ్గుదల ఎక్కువగా ఉండబోతోందని చెప్పవచ్చు. ఎందుకంటే చమురు ఉత్పత్తి దేశాలు మే ఒకటో తేదీ నుండి తమ ఉత్పత్తిని రోజుకు పది లక్షల బ్యారెళ్ళ మేరకు తగ్గించుకోవాలని నిర్ణయించాయి. గత అక్టోబర్ లో 20 లక్షల బ్యారెళ్ళ మేరకు తమ రోజువారీ ఉత్పత్తిని తగ్గించాయి. దానిమీద ఇప్పుడు అదనంగా మరోసారి తగ్గించబోతున్నాయి. దీని ఫలితంగా మన దేశ వృద్ధిరేటు మరింత దెబ్బ తింటుంది. చమురు ఉత్పత్తి తగ్గించినందు వలన అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం మరింత కష్టసాధ్యం ఔతుంది ( గత వారం వ్యాసంలో ఈ విషయాన్ని వివరంగా మనం చర్చించాం). అందువలన అమెరికా తన వడ్డీ రేట్లను మరింత పెంచక తప్పదు. అప్పుడు మన దేశం నుండి పెట్టుబడులు అమెరికా వైపు మరింత ఎక్కువ వేగంగా తరలిపోతాయి. మన దగ్గర ఉండే డాలరు నిల్వలు తరిగిపోతే మన రూపాయి విలువ పడిపోతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే విదేశీ నిల్వలు అమెరికాకు తరలిపోకుండా ఆపాలి. అందుకోసం మన దగ్గర వడ్డీ రేట్లను కూడా బాగా పెంచాలి. అప్పుడు మన దేశంలో ద్రవ్యోల్బణం బాగా పెరుగుతుంది. దాని ఫలితంగా మన ఆర్థిక వృద్ధిరేటు తగ్గిపోతుంది. అమెరికా వడ్డీరేట్ల సంగతి పక్కన పెట్టినా, చమురు ఉత్పత్తి తగ్గిందంటే దాని ఫలితంగా పెట్రోలు, ఇతర చమురు ఉత్పత్తుల ధరలు పెరిగిపోతాయి. అప్పుడు మన దేశం దిగుమతి చేసుకునే చమురుకు ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. దాని కారణంగా ఇతరత్రా ఆర్థిక కార్యకలాపాలకు చేసే ఖర్చు తగ్గిపోతుంది. దానిఫలితంగా మన వృద్ధిరేటు తగ్గిపోతుంది. ఈ చమురు ధరలు పెరగడం వలన కలిగే ప్రభావం పక్కన పెట్టినా, మన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం తగ్గిపోనుంది. నిజానికి 2022-23 చివరి త్రైమాసికం లోనే వృద్ధిరేటు అంతకు ముందరి మూడు నెలలతో పోల్చితే 4.4. నుండి 4.2 కి తగ్గిపోయిందని రిజర్వు బ్యాంకు అంచనాలు చెప్తున్నాయి. కరోనా మహమ్మారి అనంతరం మన దేశం సాధించిన స్వల్పమైన వృద్ధి రేటు కూడా నిలబడకుండా ఎందుకు దిగజారిపోతోంది? దీనికి మూల కారణం నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థ స్వభావంలోనే ఉంది. ఈ తరహా ఆర్థిక వ్యవస్థలో జరిగే మొత్తం ఉత్పత్తిలో ప్రైవేటు వ్యక్తుల వినిమయం భాగం తగ్గిపోతుంది. ఆర్థిక అసమానతలు నయా ఉదారవాద విధానాల ఫలితంగా పెరిగిపోతాయి. అందువలన ఎక్కువ మంది వ్యక్తుల వినిమయ శక్తి తగ్గిపోతుంది. తమ ఆదాయాలతో నిమిత్తం లేకుండా ఖర్చు చేయగలవారు (సంపన్నులు) కొద్ది శాతమే ఉంటారు. వారి వినిమయం ఎంత ఉన్నా, దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నెట్టడానికి అది సరిపోదు. ఇంకోవైపు ప్రైవేటు వ్యక్తులు పెట్టే పెట్టుబడులు మార్కెట్‌లో వృద్ధి ఎంత మోతాదులో ఉండబోతోంది అన్న అంచనా బట్టి ఉంటాయి. కాబట్టి ప్రైవేటు పెట్టుబడులూ ఆర్థిక వృద్ధిని ముందుకు నెట్టడానికి తోడ్పడవు. ఇక ప్రభుత్వం చేసే వ్యయంతో ఆర్థిక వృద్ధిని ప్రేరేపించాలనుకుంటే, ఆ ప్రభుత్వ వ్యయం కూడా పరిమితులకు లోబడే ఉండాలి. ఎందుకంటే ద్రవ్యలోటు జిడిపిలో ఒక నిర్దిష్ట శాతానికి (దాదాపు 4 శాతం) మించి ఉండకూడదన్నది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి విధించిన నిబంధన. ఆ నిబంధనను అతిక్రమించకుండా ప్రభుత్వ వ్యయం పెరగాలంటే సంపన్నుల మీద విధించే పన్నులను పెంచడమే మార్గం.

# ప్రకృతిని దేవుని రూపంలో పూజించే గొప్ప పండగ

**- మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం**
**- ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**
**- మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ**
**- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): ప్రకృతిని దేవుని రూపంలో పూజించే గొప్ప పండగ వినాయక చవితి, మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం, కొత్తకోట మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలను వినాయకచవితి పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తయారు చేయించిన మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి పూజించే విధానాన్ని యువత అవలంబించాలని కోరారు. పూర్వకాలంలో వినాయక చవితి అనగానే సహజమైన బంక మట్టితో వినాయకుడిని తయారుచేసి పూజించేవారని గుర్తు చేశారు. ఎటువంటి రసాయన వినాయకులను కాకుండా ప్రకృతి హితమైన విగ్రహాన్ని తాయారు చేసుకోవాలనీ మండల ప్రజలను కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని, మన పనుల వల్ల ఎదుటి వారికి, భవిష్యత్తు తరాలకు కష్టం రాకూడదని అన్నారు. మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కృషిచేస్తున్నాయని తెలిపారు. మంచి పనులకు కొన్ని ఇబ్బందులు తప్పవని, ఆచరిస్తే కష్టం కాదని మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు. ప్రతి కుటుంబం మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించుకోని ఇంటిల్లిపాది వేడుకగా పూజించుకోవాలని సూచించారు. ప్రకృతి సిద్ధమైనటువంటి పత్రులు, పూలదండలతో పూజిద్దాం, ప్లాస్టిక్ పూలు, దండలు వద్దు, నిమజ్జనం సమయంలో చెరువులలో, వాగులను ప్లాస్టిక్ రహితంగా ఉంచుకొని పర్యావరాన్ని సంరక్షించుకుందామని పిలుపునిచ్చారు. మన అందరిపై విఘ్నేశ్వరుని అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి వెంకటనారాయణ, జెడ్పిటిసి కృష్ణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, సర్పంచ్ రామ్ నారాయణ, కురుమూర్తి దేవాలయ పాలకమండలి సభ్యులు గోపి స్వామి, కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, నాయకులు బాలకృష్ణ, కురుమన్న, వెంకటేశు, ప్రవీణ్ రెడ్డి, మాసన్న, వాకింటి సత్యం, మనోజ్ కుమార్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

**- అఖిలపక్షం నాయకులు డిమాండ్**



ఆలేరు, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కేంద్రంను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్ మాట్లాడుతూ నెల రోజులలో ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రకటించకుంటే 5 మండలాలలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష అధ్యక్షులు పసుపునురి వీరేశం, అఖిలపక్ష నాయకులు ఐలి సత్తయ్య, చెక్క వెంకటేష్, బడుగు జహంగీర్, శ్రీను, మొరిగాడి చంద్రశేఖర్, కుల నర్సింలు, సుదర్శన్, బేజడి కుమార్, తదితరులున్నారు.

# ప్రశాంత్ మరణం యువజనోద్యమానికి తీరని లోటు

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్**



ఆలేరు, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలం, గోలనుకొండ గ్రామానికి చెందిన డివైఎఫ్ఐ గ్రామశాఖ అధ్యక్షుడు మారుపల్లి ప్రశాంత్ హఠాన్మరణం పట్ల డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండల మరియు గోలనుకొండ గ్రామశాఖలు పూలమాలతో నివాళు ఌ అర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్ మాట్లాడుతూ ప్రశాంత్ డివైఎఫ్ఐ లో చేరిన నాటి నుండి సంఘం నిబంధనలు అనుసరించి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు వివరిస్తూ, యువకులను చైతన్యం చేయడంలో ముందు ఉండేవాడని, గ్రామంలోని స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఉండేవాడని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశాంత్ కి నివాళ్ళు అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్, సీపీఎం మండల కమిటీ సభ్యులు సంగి రాజు, మద్దెబోయిన ఉప్పలయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు బోడ హన్మంత్, కంతి రాజ్ కుమార్, సూదగని నవీన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు, నాయకులు మారుపల్లి ప్రవీణ్, భువనగిరి అయోధ్య, చిట్యాల సుధాకర్, పడతం నర్సయ్య, బైరపాక రవి, కంతి విక్రమ్, భాను, తదితరులు ఉన్నారు.


# కల్లుగీత కార్మికుల మహా ధర్నా పోస్టరు ఆవిష్కరణ



ఆలేరు, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరగనున్న మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం ఆలేరు అతిథిగృహంలో జిల్లా అధ్యక్షుడు బోలగాని జయరాములు అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.
తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది. రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023- 24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్లు పరిష్కారం చేయాలని అన్నారు. 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, వేముల మహేందర్, బిక్షం, మండల అధ్యక్షులు కార్యదర్శులు పూజారి కుమారస్వామి, మిట్ట శంకరయ్య, మురిగాడు చంద్రశేఖర్, కోల వెంకటేష్, బిక్షపతి, కోల కృష్ణ, నాయకులు మొరిగాడి రమేష్ తులసయ్య, సత్యరాజయ్య, నెమలి రాజయ్య, కిష్టయ్య, పరశురాములు, మహేష్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సిద్ధులు, మల్లేశం, అనంతగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే ఆరోగ్యం పదిలం

**- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్**





రాజోలి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. రాజోలి మండల కేంద్రము పరిధిలోని ముండ్ల దిన్నే, పెద్ద తాండ్ర పాడ్ అశోక్ నగర్ గ్రామాలలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానుసారంగా పోషక విలువలు తో కూడిన ఆహారం భుజించడం వల్ల తల్లితో పాటు తల్లీ గర్భం లో ఉన్న శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయన మాట్లాడుతూ అన్నారు. బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు శిశువులకు పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు వైద్య ఆరోగ్య సేవలు తీసుకుంటూ అంగన్ వాడి సెంటర్ లలో లభించే పోషక పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన సూచించారు. బాలింతలు పుట్టిన బిడ్డకు తప్పకుండా ముర్రి పాలు పట్టించాలని ఆయన అన్నారు. 6 నెలల వరకు తల్లి పాలు ఇవ్వడము వలన శిశువు కు రోగాలు రాకుండా కాపాడుతుంది అని చెప్పారు. నిమోనియా శ్వాసకోశ సంబంధమైన వ్యాధుల బారిన పడకుండాముర్రి పాలు కాపాడుతుంది అని ఆయన అన్నారు. అలాగే పిల్లలకు విరేచనాలు కావడం, శిశువు బరువు ఎత్తు తక్కువగా ఉండడం బలహీనంగా ఉండటం రోగనిరోధక శక్తి తగ్గి మళ్లీ మళ్లీ వ్యాధుల బారిన పడకుండా తదితర వ్యాధులు రాకుండా కాపాడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆలేరు ఎమ్మెల్యే సహాయం



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని నరసింహులు మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రూ. 5000/- రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ ఎంపిటిసి తలారి శ్రీనివాస్, తుర్కపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, కూరెళ్ల గురువయ్య, ఎడవల్లి కరుణాకర్, ఎండి ఖలీల్, బోయిని నాగరాజు, కసర బోయిన జహంగీర్, ఎర్ర నవీన్ కుమార్, బోయిని చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



దేవరకొండ, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): డిండి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం పురష్కరించుకొని మండల విద్యాధికారి ఈ. సామ్య నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సునితా జనార్ధన్ రావు, ఎంపీడీవో గిరిబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ బీరప్ప, ఎంపీటీసీ లు రాధిక కృష్ణ, వెంకటయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రాంరెడ్డి, డి రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, పల్లె వెంకటయ్య, సైదులు తదితరుల చేత 40 మంది ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.

# వీడియో గ్రాఫర్ కి ఆర్థిక సహాయం



దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రానికి చెందిన మ్యాతరి తిరుపతయ్య గత నెలలో నిమ్స్ లో బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఫోటో వీడియో గ్రాఫర్లు వాళ్ళ వంతుగా రూ. 12500/- తిరుపతయ్యకు కొత్తకోట ఫోటో అసోసియేషన్ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, ఉప అధ్యక్షులు గోపాల్, కోశాధికారి వంశీ శీను లు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజు, అజ్జకొల్లు అంజి, మహేష్, కర్నూల్ శీను, రవి, పల్లవి, శీను, అల్లావుద్దీన్, తిరుమలాయపల్లి రాములు, రామకృష్ణ, సాయిబాబా, రాజేంద్ర గౌడ్, సలాం ముజీఫ్, రమేష్ చారి, కానయపల్లి రవి, శ్రీనివాస్ చారి, గోవర్ధన్, శ్రీనివాస్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో సెప్టెంబర్ 17 న కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన

### – సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): మహేశ్వరం నియోజగవర్గం, తుక్కుగూడలో ఈ నెల 17 వ తేధీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగె ప్రజాగర్జన సభ ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ సి శేఖర్ మామ, బడంగ్ పేట మేయర్ పారిజాత నర్సింహ రెడ్డి, సీనియర్ నేతల తో కలిసి తుక్కుగూడ సమీపంలోని శ్రీనగర్ కాలనిలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

కనివిని ఎరుగని రీతిలో ప్రజా గర్జన సభ 100 ఎకరాలలో జరుగుతుందని వారన్నారు. సుమారు 10 లక్షల మంది కూర్చునే విదంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన నేతగా ఆమెకు బహుమతి గా రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సభకు పార్టీ అతిరధులు సోనియా గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, తదితరులు హాజరు కానున్నట్టు తెలిపారు. రాష్టం నలుమూలల నుండి లక్షలాదిగా తరలి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అసైండ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

### – బిఎస్పి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్



దేవరకొండ, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): చింతపల్లి మండల కేంద్రంలో బిఎస్పి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ పాల్గొని మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు నేటికీ అసైండ్ భూములను సాగు చేసుకుంటున్నారని వారికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసైండ్ భూములకు పట్టాలు ఇవ్వాలని, వారికీ భూమిపై పూర్తి హక్కు కల్పించాలని డిమాండ్ చేసారు. ఎన్నికల సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిని ఇంతవరకు అమలు చెయ్యలేదని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసైండ్ భూములకు పట్టాలు ఇవ్వాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్తారని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గాలి ప్రకాష్, నాయకులు శ్రీకాంత్, అర్జున్, సైదులు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి టీచర్లకు సంఘీబావం

### – తెలిపిన తుర్కపల్లి కాంగ్రెస్ నాయకులు



తుర్కపల్లి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్ వాడి టీచర్ లకు సంఘీ భావం తెలిపారు. అనంతరం ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అంగన్ వాడి ఉద్యగులను పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనం రూ.26000/- రూపాయల జీతం ఇవ్వాలని, పెన్షన్ ఈఎస్ఐసి, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ధనవత్ భాస్కర్ నాయక్, మండల కార్యదర్శి సురేష్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మండల నాయకులు.సురేందర్ నాయక్, వినోద్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లేష్, నాయకులు విజయ్, తిరుపతి, బాలరాజ్, నవీన్, సత్య, మల్లయ్య, కనకయ్య, చందు, కనకరాజ్, అశోక్ సుమన్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి

### – ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అంధజేత



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 (తీన్మార్ న్యూస్):-మున్సిపాలిటిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్టుగా తెలంగాణలో కూడా 21వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, స్వప్న డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆద్వర్యంలో మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, స్వప్న మాట్లాడుతూ మున్సిపల్ లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి కేటగిరి వారీగా వేతనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 2వ పిఆర్సి కమిషన్ సిఫారసు చేయబోయే ఐఆర్ (మధ్యంతర భృతి)ని మున్సిపల్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ వారికి కూడా ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే 21 వేల వేతనాని, 5లక్షల ప్రమాద బీమా తెలంగాణలో కూడా అమలు చేయాలి అని అన్నారు. మే డే సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు ప్రకటించిన వెయ్యి రూపాయల వేతనాన్ని వెంటనే ఇవ్వాలన్నారు. వారాంతపు సెలవులు, 8గంటల పని దినం కొనసాగించాలని, మున్సిపల్ లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులకు అర్హులైన వారికి ఇంటి స్థలం డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కెపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, సీఐటీయూ ఇబ్రహీంపట్నం

మున్సిపల్ కన్వీనర్ ఎల్లేశ, మండల కన్వీనర్ బుగ్గరాములు, యాదగిరి, బాబు, జగన్, భాస్కర్, మురళి, రాజు, రాజేంధర్, దర్శన్, బాలయ్య, అండాలు, భారతమ్మ, రమేష్, నరసింహ, సత్యనారాయణ, లక్షయ్య, యాదయ్య, రమేష్, నర్సింహా, చిత్ర, రమాదేవి, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన యువజ్యోతి యూత్



యాచారం, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): గత వారం రోజుల క్రితం మరణించిన కుర్మిద్ద గ్రామానికి చెందిన తాండ్ర మల్లమ్మ కుటుంబానికి యువజ్యోతి యూత్ ఉద్యోగస్తుల సహకారంతో రూ.10500/- రూపాయలు మల్లమ్మ కుటుంబానికి (కిరణ్) అందజేశారు.

ఈ సందర్బంగా యువజ్యోతి యూత్ అధ్యక్షులు పంది ప్రభు మాట్లాడుతూ ప్రతి సందర్భంలో ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా సహకరించాలని, అడగగానే కాదనకుండా సహకరిస్తున్న యువజ్యోతి యూత్ ఉద్యోగస్తులకు, పెద్దలకు యూత్ సభ్యులకు, అభినదనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండలం, బండాలేమూర్ గ్రామానికి చెందిన వర్త్యా విజయ భర్త శ్రీను కి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంగళవారం రోజు టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు రూ.48000/- రూపాయల చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్, వర్త్య రమేష్, లక్ష్మణ్, తధితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభం














### – పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట పట్టణ కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని మరియు జిల్లా పరిషత్ విశ్రాంతి భవనాన్నిహాౌఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అనంతరం వడ్డర్ కులస్తులకు రూ.10 లక్షల తో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రజకుల కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఉప్పలమ్మ పండుగకు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో రామన్నపేటకు పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా తిరిగి ఏర్పాటుహాౌఅవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, సర్పంచులు గుప్త నర్సిరెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, ముత్యాల సుజాత, రేఖ యాదయ్య, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, ఎండి ఆమీర్, ఉప సర్పంచ్ పొడిచేడు కిషన్, నాయకులు పున్న జగన్మోహన్, నీల దయాకర్, బందెల రాములు, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, కన్నెబోయిన ఐలయ్య, పున్న వెంకటేశం, రామిని రమేష్, జాడ సంతోష్, ఎండి ఇనాయత్, కోళ్ల కిషన్, జంగిలి నరసింహ, బొడ్డు అల్లయ్య, బడుగు రఘు, లవణం రాము, ఎండి నాజర్, ఎండి అస్లాంబిక్, ముక్కామల సత్తయ్య, ఎండి అన్వర్, ఆవుల శ్రీధర్, ఆవుల నరేందర్, నోముల శంకర్, దుండగుల సమ్మయ్య, జాడ అమరేందర్ రెడ్డి, శివరాత్రి కుమార్, గర్దాస్ విక్రమ్, జెట్టి సైదులు, ఎడ్ల నరేందర్ రెడ్డి, నల్ల సైదులు, గణేష్, రాము, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక పకడ్బందీగా గొర్రెల పంపిణీ!



నిర్మల్, : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి ప్రత్యేకరాష్టంగా తెలంగాణ అవతరించిన నాటి నుంచి రాష్ట్రంలో కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ఆలోచనలు చేసింది. ఆ ఆలోచనల్లోంచి పురు డు పోసుకున్న పథకమే గొల్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం. ఈ పథకంలో బాగంగా గొర్రెల పెంపకంపై అవగాహన ఉండి 18 ఏళ్ల వ యస్సు నిండి, గొల్ల,కుర్మ సొసైటీల్లో సభ్యులుగా ఉన్న వారికి గొర్రెలను పంపిణీ చేసేందుకు అర్హులుగా 2017లో ప్రభుత్వం నిర్ణయించింది. అను కున్నదే తడువుగా పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 జూన్ మాసంలో ప్రారంభించారు. మొదటి విడతలో గొర్రెల పంపిణీ పథకంపై రాష్ట్రవ్యాప్తంగా పలు విమర్శలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో రెండోవిడత పంపిణీ ప్రక్రియపై ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. ఎట్టకేలకు ఐదేళ్ల తర్వాత రెండోవిడత గొర్రెల పంపిణీకి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. కానీ ఈసారి మాత్రం ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. జిల్లాలో రెండో విడుతలో 7502 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం చెబుతోంది. పథకం అమలులోకి వచ్చిన తొలినాళ్లలో వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈసారి గతానికి బిన్నంగా ఈ-ల్యాబ్ వెబ్సైట్లో ధృవపత్రాల అప్లోడ్ ప్రక్రియను తెరపైకి తెచ్చింది. ఈ ప్ర క్రియలో బాగంగా గొర్రెల పంపిణీ పథకం లబ్ధీదారుడు తన ఆధార్ కార్డు ను, తననామిని ఆధార్కార్డును, బ్యాంకు పాస్బుక్ మొదటిపేజీ, కుల ధృవీకరణ పత్రాలను ఈ-ల్యాబ్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుం ది. సంబందిత మండల పశువైద్యాధికారి ద్వారా ఈ ప్రక్రియ నిర్వ హించనున్నారు. జిల్లాలో ప్రతి మండలానికి నలుగురు అధికారులతో కూడిన ఒక ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతి బృందా నికి ఒక జిల్లాస్థాయి అధికారి ప్రత్యేకాధికారిగా ఉంటారు. మండల ప్రొ క్యూర్మెంట్ బృందాల ద్వారా ఆయా మండలంలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. జిల్లాలో 218 సొసైటీలు ఉన్నట్లు అధికారులు 2017లోనే గుర్తించారు. 2017లో మొదటివిడతలో బాగంగా 7148 మందికి గొర్రెలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం లబ్దిదారులను గుర్తించి లిస్ట్ ఏ ద్వారా 6779 మంది కి, లిస్ట్ బీలో 141 మందికి గొర్రెలను పంపిణీ చేశారు. అప్పట్లో ఒక్కో యూనిట్ ధర రూ.1,25,000 ఉండగా తాజాగా యూనిట్ విలువను రూ, 1,75,000కు పెంచింది. ఇందులో ప్రభుత్వం రూ, 131250 వెచ్చిస్తోంది. లబ్ధీదారుడు రూ.43,750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డబ్బులను డీడీల రూపంలో ప్రభుత్వానికి అందజేయాలి. మొదటి విడతలో గొర్రెలు పంపిణీ అందని లబ్దిదారులు ఇంకా జిల్లాలో 7,502 మంది ఉన్నారు. కాగా ఇప్పటి వరకు జిల్లాలో 338 మంది మాత్రమే డీడీలను అందజేశారు. ఇంకా 7164 మంది లబ్దిదారులు డీడీలు తీయాల్సి ఉంది. వీరితో డీడీలు తీయించేందుకు మండల ప్రొక్యూర్మెంట్ బృందాలు లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. రెండోవిడత గొర్రెలపంపిణీ పథకంలో బాగంగా జిల్లాకు కర్ణాటక, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాల నుంచి గొర్రెల యూనిట్లు దిగుమతి చేసుకోనున్నట్లు చెబుతున్నారు. జిల్లాకు ఈ మూడు రాష్ట్రాలను కేటాయిం చినట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. ఇప్పటికే ఈ మూడు రాష్ట్రాల్లో జిల్లాకు సరిపడా గొర్రెలను సిద్ధం చేసి ఉంచారు. జిల్లాకు గొర్రెల యూని ట్లను రావాణా చేసేందుకు ఈ నెల 18వ తేదీన ట్రాన్స్పోర్టింగ్ టెండర్ ప్రక్రియను సైతం పూర్తిచేశారు. ఖానాపూర్కు చెందిన తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ ఈ టెండర్ను దక్కించుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 7,502 యూనిట్లకు గాను ఒక్కో యూనిట్కు 20 గొర్రెలు ఒక్క పొట్టేలు ను అందజేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకు గాను లబ్ధీదారులు డీడీలు మినహా ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా అధనంగా చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. గొర్రెల రవాణా సమయంలో సైతం మధ్య మధ్యలో తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. గొర్రెలు తీసుకుని ఇంటికి వచ్చిన తర్వాత సైతం లబ్ధీదారుడు తనకు ఇంటి వరకు గొర్రెలు ముట్టినవి అని చెప్పేలా వీడియో సైతం తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. గొర్రెల యూనిట్తో పాటు లబ్ధీదారులకు 2 క్వింటాళ్ల దాణా సైతం అందజేయనున్నారు.

# అభివృద్ధి పనుల్లో చేతివాటం



మంచిర్యాల : మంచిర్యాల మున్సిపాలిటీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తు న్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యంగా మారింది. ప్రతి పనిలోనూ నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడం ఆనవాయి తీగా మారింది. వివిధ వార్డుల్లో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ ప నులను నాసిరకంగా చేపడుతుండటంతో అవి ఎంతోకాలం ప్రజలకు ఉ పయోగపడవనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఇటీవల బైపాస్ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టరు నాసిరకంగా పనులు చేపట్టాడు. దీంతో నిర్మాణంలో ఉండగానే రోడ్డు పగుళ్లు తేలింది. మరోవైపు అదే రోడ్డుపై చేపట్టిన డివైడర్ల మధ్యలోనూ నాసిరకం మట్టిని వినియోగించిన విషయం ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జంక్షన్ల ఆధునికీకరణకు పూనుకున్నారు. ఇందులో భాగంగా రూ.4 కోట్ల అంచనాతో పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న నాలుగు సర్కిళ్ల వద్ద జంక్షన్లు నిర్మిస్తున్నారు. ఒక్కో జంక్షన్‌కు రూ.కోటి వినియోగిస్తున్నారు. సర్కిళ్ల నిర్మాణం సిమెంటు కాంక్రీటుతో చేపడు తుండగా వాటిలో నింపాల్సిన మట్టి విషయంలో కాంట్రాక్టరు చేతివాటం ప్రదర్శిస్తున్నాడు. సర్కిళ్లను నాణ్యమైన మట్టితో నింపి, మొక్కలు నాటడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని నిర్ణయించారు. జంక్షన్లు కావడంతో అందంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో రూ. కోటి చొప్పున వెచ్చించారు. కాంట్రాక్టరు లాభాపేక్షతో మట్టికి బదులు ఎందుకు పనికిరాని నాసిరకం వినియోగిస్తున్నాడు. ప్రస్తుతం పోసే మట్టిలో మొక్క లు పెరిగే అవకాశం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలోని వివిధ రహదారుల మధ్య నిర్మించిన డివైడర్లలో గతంలో నాసికరం మట్టిని నింపిన కారణంగా హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఒక్కటి కూడా మిగలలేదు. ఇప్పుడు ప్రధాన జంక్షన్లలో నిర్మి స్తున్న సర్కిళ్ల పనుల్లో మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత మంచిర్యాల వంతెన వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి-63 పేరుతో నూతన హైవే నిర్మాణం చేపడుతోంది. ఆ రహదారికి అనుసం?ధానం చేసేలా జిల్లా కేంద్ధంలో ప్రస్తుతం ఉన్న రోడ్డును విస్తరిస్తున్నారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఓ వైపు దాదాపు 20 ఫీట్ల వెడల్పుతో కందకం తవ్వుతున్నారు. ఆ తవ్వకాల్లో నుంచి తీసిన మట్టిని కాంట్రాక్టర్ జంక్షన్ల కోసం వినియోగిస్తున్నాడు. రోడ్డు విస్తరణ, జంక్షన్ల నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ ఒక్కరే కావడం గమనార్హం. వాస్తవానికి రోడ్డు తవ్వకాల మట్టి కంకర, రాళ్లతో ఉంటుంది. కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారుతుంది. ఆ మట్టిని సర్కిళ్లకు తరలిస్తు న్నాడు. సర్కిళ్ల నిర్మాణం పూర్తికాగానే అందులో రకరకాల మొక్కలు నాటేందుకు మున్సిపల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొక్కల పెంపకానికి హాజీపూర్ మండలం వేంపల్లి శివారులోని అటవీ ప్రాంతం, భీమారం అడవుల్లో లభ్యమయ్యే ఎర్ర మట్టి శ్రేష్టమైనది. పట్టణ వాసులు కూడా ఇళ్లలో మొక్కలు పెంచేందుకు ఈ మట్టినే ఉపయోగిస్తారు. ఆయా ప్రాంతాల నుంచి ఎర్ర మట్టిని తెప్పిస్తే నిధులు ఖర్చవుతాయని భావించిన కాంట్రాక్టరు జంక్షన్ల వద్ద సర్కిళ్లు నింపేందుకు ఏకంగా రోడ్డు తవ్వకాల్లో తీసిన మట్టిని వినియోగించడం గమనార్హం.

# మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని ధర్నా




నిర్మల్ : మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అం దజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు డి. తిరుపతి మాట్లాడుతూ... యాసంగి మొక్కజొన్న పంట విరివిగా పండింది. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు క్విం టాల్‌కు 260 రూ పాయలు నష్టపోతున్నారని, ప్రైవేట్ వ్యాపారులు 1700 రూపాయలతో క్విం టాల్‌కు కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ మద్దతు ధర 1960 రూపాయ లుగా ఉందన్నారు. గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరిచి వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, జిల్లా నాయకులు ఎం. కృష్ణదాస్, శంకర్, చుంచుల నారాయణ, బి. సత్య నారాయణలు పాల్గొన్నారు. మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ అన్నారు. సీఐటీయూ వ్యవసాయ, కార్మిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో సురేష్ మాట్లాడుతూ... అంతర్జాతీయ కార్మికవర్గం పోరాట స్ఫూర్తి దినం మేడేను వారం రోజులపాటు జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందు కొరకు దిశానిర్దేశం చేశారు. గత 136 సంవత్సరాలుగా మేడేను ఒకరోజు మాత్రమే నిర్వహించి కార్మికఐక్యతను ప్రదర్శించారు. వారం రోజులపాటు కార్మిక వర్గానికి తెలియజేసే విధంగా కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు, ఇతర ప్రజలను కలుపుకొని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ మేడే నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్, రైతు తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు రాజమణి, లలిత, రజియా, జిల్లా సహాయ కార్యదర్శి స్వర్ణలత, శైలజ, విజయ, లావణ్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరి తిరుపతి పాల్గొన్నారు.

# పేరుకుపోతున్న ధాన్యం రాశులు



బీబీనగర్, : మండలంలోని ఏకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో కొనుగోలు ప్రారం భించకపోవడంతో ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. దీంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. మం డంలోని మూసీ ఆయకట్టు, బోరుబావుల కింద సాగు చేసుకున్న వరి పంట చేతికి రావడంతో 20 రోజుల క్రితం నుంచే వరి కోత పనులు మొదలయ్యాయి. కాగా ఇంకా ధాన్యం కొనుగోళ్లు మొదలు కానప్పటికీ కేంద్రాల వద్ద సీరియల్ నెంబర్ నమోదులో ఎక్కడ వెనుకబడిపోతా మోనన్న ఆందోళనతో రైతులు పొలాల నుంచి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి పేర్లను నమోదు చేసుకుని సీరియల్ నెంబర్ తీసుకుంటున్నారు. దీంతో ధాన్యం రాశులు పేరుకుపోతు న్నాయి. మండలంలోని ఐకేపీ 7 కేంద్రాల్లో 160వరకు ధాన్యం రాశు లు 18 పీఏసీఎస్ కేంద్రాల్లో 400లకుపైగా ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. మాదారం కేంద్రంలో 96, రావిపహాడ్‌లో 80, గొల్లగూడెం 68, ముగ్దుంపల్లిలో 50 ధాన్యం కుప్పలు పేరుకుపోయా యి. 15 రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో పడిగాపులు పడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వాతావరణ పరిస్థితులు భయపెడుతన్నాయని ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు, ఆరబెట్టేందుకు పట్టాలు అద్దెకు తెచ్చుకోవాల్సి వస్తోందని, ఒక్కో పట్టాకు రోజుకు రూ.30నుంచి రూ.50 వరకు చెల్లించాల్సి వస్తోందని అంటున్నారు. పొలాల నుంచి నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చినా సకాలంలో కొనుగోళ్లు జరుగడం లేదు. రోజుల తరబడి ధాన్యం కుప్పల వద్ద నిరీక్షించాల్సి వస్తోంది. దాంతో అద్దెకు తెచ్చిన పట్టాలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు చెల్లించాల్సి రావడంతో మా పై అదనపు ఆర్థిక భారం పడుతోంది.

# రహదారి నిబంధనలు పాటించాలి



ఎర్రవల్లి : ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించాలని ఎస్పీ సృజన అన్నారు. ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ, వాటికి సంబంధించిన సైన్ బోర్డులను గమనిస్తూ వాహనాలు నడపాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలను పరిమితవేగంతో నడపాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ సీఐ సూర్యనాయక్, ఇటిక్యాల, కొదండాపురం, ఉండవెల్లి ఎస్‌ఐలు గోకారి, వెంకటస్వామి, బాలరాజు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సృజన అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా బాధి తులతో ఎస్పీ మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేసేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతలకు పరిస్థితులకు భంగం కలిగించే వారిపై, మహిళలపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సోమవారం బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ సృజన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కేటీదొడ్డి, అయిజ, ఇటిక్యాల, గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 10 మంది తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నారని చెప్పారు. వారి ఆధార్‌కార్డులు, ఫోన్ల ఈఎంఐ నంబర్లను మీ సేవా కేంద్రాల్లో నమోదు చేసుకొని అప్లికేషన్ నెంబర్లకు పోలీసులకు ఇచ్చారని తెలిపారు. వాటి ఆధారంగా పోలీస్ అధికారులు సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెండిటీ రిజిస్టర్) ద్వారా ఫోన్లను బ్లాక్ చేసినట్లు చెప్పారు. ఆ ఫోన్లలో సిమ్‌కార్డు వేసి వాడుతున్న వారి వివరాలను తెలుసుకొని, రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు చెప్పారు. సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ ఫోర్టల్‌లో నమోదు చేసుకుంటే, రికవరీ చేయొచ్చని చెప్పారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ ఎస్‌ఐ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద 'డబుల్' లొల్లి




తూప్రాన్, ఏప్రిల్ 24: రాత్రి సమయంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నారని ఆర్డీవో కార్యాలయం వద్ద పేదలు ఆందోళన చేశారు. కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం. పోలీసుల రంగ ప్రవేశంతో అధికారులు వెనుదిరిగారు. ఈ సంఘటన తూప్రాన్ పట్టణంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..తూప్రాన్ పట్టణంలోని నిర్మించిన 472 (500) డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు విడతలవారిగా పంపిణి చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం పేదలు నిత్యం ఆర్డీవో కార్యాలయం వద్దకు విచ్చేసి పడిగాపులు కాస్తున్నారు. అయితే అదే సమయంలో రాత్రి 8 గంటలకు ఆర్డీవో కార్యాలయం నుంచి కొందరికి ఫోన్ చేసి రప్పించి ఇళ్ల పట్టాలు అందజేశారని పేదలు ఆరోపించారు. దీంతో పేదలు ఒక్కసారిగా ఆగ్రహంతో ఆర్డీవో కార్యాలయంలోకి చొచ్చుకు వచ్చేందుకు ప్రయత్నించగా తలుపులు వేసి అడ్డుకున్నారు. పేదలకు దక్కాల్సిన ఇళ్లను డబ్బులిచ్చినోళ్లకు ఇచ్చారని ఆరోపించారు. రాత్రి సమయంలో రహస్యంగా ఈ ఊరికి చెందనివారికి ఇళ్లు ఇచ్చారని, ఇళ్లు పొందిన సదరు వ్యక్తులు ఈ ఊరోళ్లు కాదంటూ పేదలు పేర్కొన్నారు. బాధితుల ఆందోళన తీవ్రం కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ సురేష్‌కుమార్ అక్కడకు చేరుకొని ఆందోళనకారులను పక్కకు రప్పించి, సముదాయించారు. అదే సమయంలో తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్, తహసీల్దారు జ్ఞానజ్యోతి, సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోగా, రాత్రి 9 గంటలకు వీఆర్‌ఏలు గేట్లకు తాళాలు వేసుకున్నారు. అయినప్పటికీ కొందరు అక్కడే ఉండి గేట్లపై దాడి చేసేందుకు యత్నించారు.

# అకాల నష్టం భారీగానే..



ఖమ్మం : అకాల వర్షం మరోసారి అన్నదాతలకు భారీ నష్టాన్ని మిగి ల్చింది. కురిసిన అకాలవర్షం వల్ల చేతికి వచ్చిన పంట నేలపాలైంది. కొద్దిరోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినా యాసంగి పంటలకు మాత్రం తీవ్రనష్టం కలిగించింది. ముదిగొండ మండలంలో వరి 2,943 ఎకరాల్లో, నేలకొండపల్లి మండలంలో మొక్కజొన్న 43ఎకరాలు, వరి 1,322, తిరుమలాయపాలెంలో వరి 1,143, ఖమ్మం రూరల్‌లో మొక్కజొన్న 356, వరి 445ఎకరాలు, సింగరేణిలో మొక్కజొన్న 100, వరి 150ఎకరాలు, ఖమ్మం అర్బనలో మొక్కజొన్న 53, వరి 155 ఎకరాలు, రఘునాథపాలెంలో వరి 139 ఎకరాలు, కామేపల్లిలో వరి 145, కూసుమంచిలో వరి 58, తల్లాడలోవరి 18ఎకరాల్లో దెబ్బతిన్నది. మొత్తానికి జిల్లాలో మొక్కజొన్న 278 రైతులకు చెందిన 553ఎకరాల్లో దెబ్బతిన్నది. వరి 4,868 మంది రైతులకు చెందిన 6,518 ఎకరాల్లో దెబ్బతిన్నది. ఇతరత్రా పంటలు 11 రైతులకు చెందిన 28ఎకరాలు నష్టం వాటిల్లింది. మొత్తానికి 5,157 రైతులకు చెందిన 7,099 ఎకరాల పంటలు నష్టపోయాయి. మామిడికాయలు రాలిపోయి రైతులు కుదేలయ్యారు. మిర్చి కూడా నష్టం జరిగింది. ఉద్యాన పంటలైన మామిడి 1,137ఎకరాలు, పుచ్చకాయ 18ఎకరాలు, సపోట 26 ఎక రాలు, బొప్పాయి 137ఎకరాలు మొత్తం 1,316 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. గత బలమైన గాలులతో కురిసిన భారీ వర్షానికి పలు పంటలు దెబ్బతిన్నాయి. ఖమ్మం జిల్లాలోని ఐదు మండలాల్లో 1,516మంది రైతులకు చెందిన 2,091ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్టు జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసింది. మరో 220 ఎకరాల్లోని మామిడితోటల్లో కాయలు రాలినట్లు ఉద్యానశాఖ అధికారులు పేర్కొన్నారు.

# ఇటుక బట్టీలో కూలీలకు విముక్తి



శామీర్‌పేట : ఇటుకబట్టీల వద్ద నిర్బందంగా పనిచేస్తున్న కూలీలకు పోలీసు లు, రెవెన్యూ అధికారులు విముక్తి కల్పించి అక్రమాలకు పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన మూడుచింతలపల్లి మండలం ఉద్దేమర్రిలో సోమవారం చోటుచేసుకుంది. బాధిత కూలీల, పోలీసుల కథనం ప్రకారం.. ఇటుకలు తయారు చేయడానికి బట్టీల వద్ద పని చేయడానికి కూలీలు కావాలని ఒరిస్సాకు చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తిఅంతార్ భూయ్‌ను అడిగాడు. దీంతో అంతార్ భూయ్ 13మంది కూలీలను ఒరిస్సా నుంచి తీసుకువచ్చి ఉద్దేమర్రి పరిధిలోని దీప్లాఇటుక బట్టీల వద్ద పనికుదిర్చాడు. కాగా అప్పటి నుంచి ఆ ఇటుక బట్టీల వద్ద దీప్లా, అతడి కుమారుడు రాజశేఖర్ వద్ద పని చేస్తున్న కూలీ లకు కూలి డబ్బులను ఇవ్వకుండా అనేక రకాలుగా వేధిస్తున్నాడు. నిర్బంధంగా ఇటుకలను తయారీ చేయించుకుంటున్నారు. గత ఫిబ్రవరి నుంచి దీప్లా, అతడి కుమారుడు ఆ 13మంది కూలీలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తు వారి మొబైల్ ఫోన్‌లను బలవంతంగా లాక్కొని నరకయాతన కు గురిచేశారు. ఇటుక బట్టీల వద్ద పనులు చేయకుంటే కాళ్ళు చేతులు విరగ్గొడతానని, ఎదురు తిరిగితే చంపేస్తానని బెదిరిస్తున్నారని బాధిత కూలీలు శామీర్‌పేట పోలీసులుకు, మూడుచింతలపల్లి తహసీల్దార్ వాణిలకు అంతార్ భూయ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కుమార్, తహసీల్దార్ వాణి వెంటనే స్పందించారు. ఉ ద్దెమర్రిలోని దీప్లా ఇటుక బట్టీల వద్దకు వెళ్ళారు. అక్కడ ఒరిస్సాకు చెందిన కూలీలను పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి పూర్వాపరాలను పరిశీలించి, న్యాయ విచారణ జరిపారు. ఈ విచారణలో కూలీలు తమ గోడును వెల్లబోసుకున్నారు. అక్రమాలకు పాల్పడిన దీప్లా, అతని కుమారుడిపై చట్టరీత్యా కఠిన చర్యలను తీసుకోవాలని బాధిత కూలీలు అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో ఈ ఘటనలో వాస్తవాలపై విచారణ జరిపిన ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, తహసీల్దార్ వాణి వేధింపులకు గురవుతూ, నిర్భందంగా పనిచేస్తున్న 13 మంది ఒరిస్సాకు బాధిత కూలీలను ఈ ఇటుక బట్టీల వద్ద నుంచి విడిపించి విముక్తి కల్పించారు. అక్రమాలకు పాల్పడిన ఇటుక బట్టీల యాజమానులు దీప్లా, అతని కుమారుడు రాజశేఖర్‌లపై అధికారులు కేసు నమోదు చేశారు.


# విచ్ఛలవిడిగా పాలీథిన్ కవర్లవినియోగం




కాకతీయఖని : ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అంతేకాదు దానిని వినియోగిస్తున్న ప్రజల ఆరోగాన్ని పాడు చేస్తోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న కవర్లు వాడటంతో జరిగే అనర్థాలపై అవగాహన కరువైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు మొత్తుకుంటున్నా వినియోగదా రులు ప్రజలు పట్టించుకున్న పాపాన పోలేదు. పాలీథిన్ కవర్లపై ప్రజల్లో అవగాహన లోపించడం, దానిని వినియోగిస్తే ఎలాంటి అనర్థాలు కలుగు తాయో తెలిపేవారు భూపాలపల్లి జిల్లాలో కానరావడం లేదు. ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారులు నిర్లక్ష్యంతో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు. భూపాలపల్లి ఏరియా నిత్యం బొగ్గు, దుమ్ముధూళితో ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ప్లాస్టిక్ భూతం వెంటాడుతోంది. అయితే ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉంది. కానీ, జిల్లా అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై నామమాత్రంగానే డ్రైవ్‌లు నిర్వహించి, చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. దీంతో ప్లాస్టిక్‌పై అధికారులు నజర్ పెట్టలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుడికి, బడికి వెళ్లినా, బజారుకు, కిరాణం షాపుకు, హెూటల్స్‌కు పోయినా.. మార్కెట్‌కు వెళ్లినా.. ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ కవర్లతో దర్శనం ఇస్తున్నారు. అంతలా ప్రస్తుతం మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. మానవాళితో పాటు పర్యావరణానికి కీడు చేస్తున్న ప్లాస్టిక్ (ఒక్క సారి వాడి పారేసే వివిధ రకాల వస్తువులను) బ్యాన్ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వెంటనే వాటిని నిషేధించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే 75 మైక్రాన్లలోపు మందం గల ప్లాస్టిక్‌ను వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నా.. పాటించని వ్యాపారులు, ప్రజలు.. ప్రస్తుతం 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగిం చకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను పాటించడం లేదు. భూపాలపల్లి జిల్లా దినదినాభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలో జిల్లాలో వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. గ్రామాల్లో, పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను కిరాణం, సూపర్ మార్కెట్లు, హెూటళ్లు, పండ్ల దుకాణాలు, తోపుడుబండ్లు, చిరువ్యాపారులు, చికె న్, మటన్‌షాపులు, చేపలు విక్రయించే వారు, బియ్యం షాపుల యజమానులు, వర్తక వాణిజ్య వ్యాపారులు తమ నిత్య లావాదేవీల్లో ప్లాస్టిక్‌ను అడ్డుఅదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుంది. 75 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉ న్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదనే నిబంధనలు ఉన్నప్పటీకీ వ్యాపారులు గ్రామాల్లో, పట్టణాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజలు వాటిని వినియోగిస్తున్నారు. దీంతో నిషేధిత ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది. దీనిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. క్యారీ బ్యాగులు, బెలూన్స్, ఐస్‌క్రీం స్పూన్స్, ప్లాస్టిక్ ఫోర్క్స్, ఇయర్ బడ్స్‌స్టిక్స్, ఫ్లెక్సీలు (100 మైక్రాన్ల పరిమాణంలోపు), స్వీట్‌బాక్స్ ప్యాకింగ్ కవర్లు, సిగరెట్ ప్యాకెట్స్, వాటర్‌బాటిళ్లు, డిస్పో గ్లాసులను నిషేధించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవి కోనుగోళ్లు, అమ్మకా లు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవ డం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పర్యావరణాన్ని శాసిస్తూ మానవాళికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్‌ను బ్యాన్ చేయడం సాధ్యపడే అవకాశం కనిపించడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవారి పంచ మూర్తులు అనగా ఏమిటి..?

స్వామివారు స్వయంభువు. స్వామి వారు తన దివ్య లోకము నుండి దిగివచ్చి స్వయంగా వెలసిన మూర్తి. అయితే మూల మూర్తి నిమిది అడుగుల ఎత్తు కలిగి చతుర్భుజుడై వెలిశాడు. స్వామివారి దక్షిణ వక్ష స్థలమున శ్రీదేవి కొలువై ఉంది. స్వామివారి చతుర్భుజములలో, రెండు ఊర్ధ్వ బాహువులందు శంఖ చక్రములు ఉ ంటాయి. అధో హస్తములలో దక్షిణ హస్తము కటి అవలంబిత భంగిమలోను వుంటాయి. భక్తులు అడిగిన కోరికలను యథేచ్ఛగా ఇచ్చే వరదహస్తుడు స్వామి వామహస్తమునందలి బొటన వ్రేలు తుంటి భాగమునకు, ఊరువుకు తగిలి వుంటుంది. వక్షస్థల మధ్యన కౌస్తుభము ఒకటి వ్రేలాడుతూ వుంటుంది. స్వామి వారికి ఒక నాగాభరణ ము కూడావుంది. ఈ నాగాభరణము విగ్రహాత మైనదికాదనీ, భక్తులెవరో సమర్పించిన కానుక అని భావిస్తారు. భోగ శ్రీనివాసమూర్తి (కౌతుకబేరము): ఈ మూర్తిని కౌతుక బేరము అని అంటారు. పదవ శతాబ్దంలో స్వామివారి ఆలయంలో ప్రతిష్ఠింపబడిన రజత విగ్రహము. ఈ మూర్తి కూడా ధ్రువ మూర్తి వలె చతుర్భుజ మూర్తి. ఈ మూర్తి పాదము క్రింద షట్కోణ యంత్రము ఒకటి వుంది. స్వామివారి నిత్యాభిషేకం, అర్చనలు కొరకు ఈ చర బింబమును ప్రతిష్ఠించటం జరిగింది. ఈ భోగ శ్రీనివాస మూర్తిని ఒక సిల్కుదారముతో ధ్రువమూర్తికి అనుసంధానంచేసి వుంచు తారు. భోగశ్రీనివాసమూర్తి అన్నివిధములా ధ్రువమూర్తికి వుచ కూడా జరుగుతుంది.



కొలువు శ్రీనివాసమూర్తి (బలిబేరము) : ఆలయంలో ప్రతినిత్యం తోమాలసేవ తరువాత తిరుమామణి మంట పంలో కొలువు జరుగుతుంది. ఇక్కడ కొలువ శ్రీనివాసుని ఒక వెండి పీఠంపైన వేంచేపు చేసి బంగారు కాలువ శ్రీనివా గొడుగును అమరుస్తారు. ఇక్కడనే పంచాంగ శ్రవణం జరుగుతుంది. ముందురోజు హుండీద్వారా వచ్చిన ఆదాయ వివరాలను పలువురి సమ క్షంలో చదువుతారు. నాణెములు, బంగారు నగలు, విలువగల రత్నముల వివరములను ఇక్కడ స్పష్టంగా ప్రకటిస్తారు. ఈ మూర్తి శ్రీవారి ఆలయంలోకి ఏ విధంగా ప్రవేశించాడో చెప్పలేము. ఈయనను దర్బారు శ్రీని వాసమూర్తి అనికూడా వ్యవహరిస్తారు. ఉగ్ర శ్రీనివాసమూర్తి : భోగ శ్రీనివాసమూర్తి ఆలయ ప్రవేశముందు నాటి నుంచే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయంలోవున్నట్లు తెలుస్తుంది. ఆరం భంలో ఉగ్రశ్రీనివాసమూర్తియే ఉ త్సవమూర్తిగా వ్యవహరించారు. ఈస్వామి వారి చేతిలోని చక్రము ప్రయోగించుటకు సిద్ధంగా వుంటుంది. ప్రస్తుతం ఈమూర్తి స్వామివారి చేతిలోని చక్రము ప్రయోగించు టకు సిద్ధంగా వుం టుంది. ప్రస్తుతం ఈ మూర్తి స్వామివారి మూడు ఉత్సవాలలో మాత్రమే పాల్గొనటం జరుగుతూ వుంది. అవి ముక్కోటి ఏకాదశి, ఉత్థాన ఏకాదశి, ద్వాదశారాధనం. ఉత్సవమూర్తి (శ్రీభూదేవి సమేత మలయప్పస్వామి) : మలయప్ప స్వామి వారి రాకకు పూర్వం ఉగ్ర శ్రీనివాసమూర్తి ఉత్సవాలలో పాల్గొనేవారు.

ఒకసారి బ్రహ్మోత్సవ సమయంలో గ్రామంలో మహాగ్నిజ్వాల రగిలి గ్రామ మంతా ఆహుతి అయింది.

విధినిర్వహణలో దోషం ఏమైనా జరిగిందేమోనని అర్చకస్వాములు భయపడి క్షమింపమని స్వామివారిని కోరారు. ఆ సమ యంలో ఒకరికి పూనికవచ్చి ఇక తనసెప్పుడు ఉత్సవములలో ఉపయోగింప రాదని ఆ పర్వతమైదానం లో ఒకమూర్తి కలదనీ, స్వామివారి ఆనతి ప్రకారంవెదకగా, దేవేరులతోకల స్వామివారిమూర్తి లభించింది. మలై అంటే పర్వతం. పర్వతమునందు లభించిన స్వామి అనే పేరువచ్చింది. 1399వ సంవత్సర ప్రాంతంలో ఈసంఘటన జరిగివుంటుందని భావిస్తున్నారు. ఇతరమహర్షులు : స్వామివారి అయిదు మూర్తులుగాక, సన్నిధిలో సుదర్శన చక్రంవుంది. ఈస్వామిని చక్రత్తాళ్వారు అనిఅంటారు. బ్రహ్మోత్స వాల సమయంలో అంకురార్పణ లో చక్రత్తాళ్వారు స్వామిని వస్తారు. బ్రహ్మోత్సవాల ముగింపులో పుష్కరిణికి వేంచేపు చేస్తారు.

# అదో భూతల స్వర్గం..

ఓ పక్క సరస్సు... అందులో తెల్లని, గులాభి తామరపూలు.., తామరాకుల మీద వాలే రంగు రంగుల పక్షులు.., వీటన్నిని మధ్య.. అలా ఆ పడవలో వెళ్తుంటే.. లాహిరి లాహిరి లాహిరిలో.. అంటూ పాట పాడుకోవాల్సిందే. ఇటువంటి అందమైన ప్రదేశం ఎక్కడుందో తెలుసా..? ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా లో ఉన్న కొండకర్ల పక్షుల అభయారణ్యం మిమ్మల్ని ప్రకృతి ఒడిలోకి తీసుకువెళుతుంది, వివిధ రకాల వృక్షసంపద, పక్షులు, కొండలు మరియు స్వచ్ఛమైన గాలి మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తుంది. కొల్లేరు సరస్సు తర్వాత రెండవ పెద్ద మంచి నీటి సరస్సు ఈ కొండకర్ల. కొండలు, కొబ్బరి చెట్లు ఆవకు ప్రత్యేక అందాన్ని చేకూర్చుతున్నాయి. కొండకర్ల అవ పక్షుల అభయారణ్యం ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రం . విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మండలం కొండకర్ల వద్ద ఉన్నపెద్ద మంచి నీటి సరస్సునే "కొండకర్ల ఆవ"గా పిలుస్తారు. మునగపాక నుండి అచ్యుతాపురం మండలాల వరకు సుమారు 1,832 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.. కొండకర్ల ఆవా సరస్సు భారతదేశానికి స్వాతంత్ర్యానికి ముందు విజయనగరం రాజులు మరియు బ్రిటీష్ వారికి ప్రసిద్ధ పిక్నిక్ స్పాట్. వారు విశ్రాంతి తీసుకోవడానికి అభయారణ్యం వరకు ప్రయాణించేవారు. ఈ సరస్సు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శారదా నది వెంబడి ఉన్న మొత్తం ఇరవై ఒక్క గ్రామాల అవసరాలను తీరుస్తుందని నమ్ముతారు. ఇది అంతరించిపోతున్న, సతత హరిత అడవులకు నిలయం.

మరికొన్ని ప్రత్యేకలు.. 1. పక్షులను వీక్షించడం: కొండకర్ల ఆవా సరస్సు సంవత్సరం పొడవునా అనేక రకాల పక్షులను నివాసంగా ఉంటుంది. బర్డ్ లవర్స్‌కు ఇది బెస్ట్ ప్లేస్ అనొచ్చు. గ్రే హెరాన్స్, రెడ్ విస్కెర్డ్ బుల్బుల్, బ్లాక్ డ్రోంగో వంటి దాదాపు వంద రకాల పక్షులను సరస్సు చుట్టూ చూడవచ్చు. ఈ ప్రదేశం నెమలి తోక జకానాకు ప్రసిద్ధి చెందింది. డిసెంబరు నెలలో సైబీరియా మొదలగు అనేక దేశాల నుండి పక్షులు ఇక్కడకు వలస వస్తాయి. ఇది ఇక్కడ ప్రత్యేక ఆకర్షణీయం. 2. బోట్ రైడ్: కొండకర్ల ఆవా సరస్సు మీదుగా బోటింగ్ చేయడం ఒక అద్భుతమైన అనుభవం. పడవలో కూర్చుని విహరించేందుకు వీలుగా.చెక్క



పలకలతో రెండు తాటి దుంగలతో పడవలను నిర్మించారు. ఈ సరస్సులో దాదాపు ఇరవై ఐదు రకాల చేపలు ఉన్నాయి. అలా సరస్సు లో పడవ లో వెళ్తూ ఉంటే ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిది. తామరపూల కొలనులో పడవప్రయాణం ఎవరికైనా మధుర జ్ఞాపకమే..! బోటింగ్ ఫీజు : ఐదేళ్ల వయసు లోపు వాళ్లకు ఉ చితమే.. ఐదేళ్లు దాటిన వాళ్లందరి దగ్గర నుంచి మనిషికి రూ.100 తీసుకుంటారు. 3. ప్లే ఏరియా: సందర్శనకోసం వచ్చే పిల్లలను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ప్లే ఏరియా నిర్మాంచారు. కొండకర్ల పక్షుల అభయారణ్యం మీ కుటుంబంతో కలిసి సందర్శించడానికి ఒక అద్భుతమైన ప్రదేశం, ముఖ్యంగా పిల్లలు విస్తృత శ్రేణి వృక్షజాలం మరియు జంతుజాలం గురించి ఆసక్తి కలిగి ఉంటారు. వాళ్లకు నేచర్‌తో మమేకమయ్యేందుకు మంచి ప్రదేశం. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం మీకు అరుదుగా కనిపిస్తుంటుంది. పచ్చని పల్లెటూరులో నుంచి ఈ ప్రాంతంలోకి వెళ్ళాలి. తెల్లవారుజామున 6 గంటలకు సన్ రైస్ మరియు సాయంత్రం సన్ సెట్‌ను అస్సలు మిస్ కాకండి. మీరు ఇంటి నుంచి బోజునము తీసుకువెళ్ళి పచ్చని పొలాల మధ్యలో తినవచ్చు. ఇక్కడ ఎక్కువగా ఫోటో షూట్స్, ప్రీ వెడ్డింగ్ షూట్స్ చేస్తుంటారు. చిన్న చిన్న సినిమాలని, షార్ట్ ఫిల్మ్స్ కూడా ఇక్కడ చిత్రీకరిస్తారు. ఈ ప్రాంతానికి దగ్గరలో చాలా రిసార్ట్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. ఇంకెందుకాలస్యం మీరు ఓ సారి ఈ ప్రకృతి రమణీయ దృశ్యాలను వీక్షించి..మీ మొబైల్స్‌లో బందించుకుని రండి..

# ఫిట్‌గా వుండాలంటే ఇవి తినండి..!

బరువు తగ్గి ఫిట్ గా అవ్వడానికి మీరు కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలను ఆహారంలో చేర్చుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. విత్తనాలు వేగంగా బరువు తగ్గడంలో మీకు బాగా సహాయపడతాయి. దీనిలో భాగంగా ఆహారంలో అనేక రకాల విత్తనాలను మీరు చేర్చుకోవచ్చు. వాటిలో పోషకాలు చాలా పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేయడంలో బాగా సహాయపడతాయి. మీరు వాటిని అనేక విధాలుగా కూడా తినవచ్చు. మీరు వాటిని సూప్‌లు ఇంకా సలాడ్‌ల రూపంలో తీసుకోవచ్చు.గుమ్మడికాయ గింజలను మీరు స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఇందులో ప్రొటీన్లు ఇంకా ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అవి మిమ్మల్ని ఎక్కువ కాలం సంతృప్తిగా ఉంచడంలో సహాయపడతాయి. అలాగే గుమ్మడికాయ గింజల్లో జింక్ కూడా పుష్కలంగా ఉంటుంది. అవి జీవక్రియను మెరుగుపరచడానికి బాగా పని చేస్తాయి. ఇక ఈ విత్తనాలను అనేక విధాలుగా వేయించి లేదా నానబెట్టడం ద్వారా తినవచ్చు. ఈ విత్తనాలు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉ ంచడంలో బాగా సహాయపడతాయి. కాబట్టి ఈ విత్తనాలు వేగంగా బరువు తగ్గడానికి చాలా ఈజీగా సహాయపడతాయి.ఇంకా అవిసె గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తాయి. అలాగే ఇవి రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తాయి. వీటిల్లో ప్రొటీన్ కూడా ఉంటుంది. ఇందులో డైటరీ ఫైబర్ ఇంకా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉ ంటాయి. అలాగే గర్భధారణ తర్వాత అవిసె గింజలను తినడం తరచుగా సిఫారసు చేస్తారు. ఇవి పొట్ట కొవ్వును తగ్గించడంలో చాలా బాగా సహాయపడుతాయి. చియా విత్తనాల్లో ప్రోటీన్ చాలా



పుష్కలంగా ఉంటుంది. శాకాహారులకు ఇది చాలా మంచి ఆహారం. ఇక ఈ విత్తనాలను ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు. ఇవి వేగంగా బరువు తగ్గడంలో బాగా సహాయపడతాయి. వాటి రుచి కూడా చాలా మంచిగా ఉంటుంది. కాబట్టి ఎక్కువ పరిమాణంలో తినడం చాలా మంచిది. మీరు ప్రతిరోజూ రెండు టీస్పూన్ల చియా విత్తనాలను కూడా తినవచ్చు. మీరు దీన్ని అనేక విధాలుగా కూడా తినవచ్చు. సలాడ్‌లు ఇంకా అలాగే సూప్‌లలో కూడా తీసుకోవచ్చు. ఇవి వేగంగా బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ గింజల్లో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఇ, ఫోలేట్ ఇంకా కాపర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గించే ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం చాలా ఉత్తమం. ఈ విత్తనాలను సలాడ్లుఇంకా జ్యూస్‌లలో తీసుకోవచ్చు.

# కొబ్బరి చిప్పలతో కళాకృతులు..

కొబ్బరి చెట్ల పచ్చని ప్రకృతికి కేరళ ప్రసిద్ధి చెందింది. అక్కడ కొబ్బరి కాయలోని ప్రతి భాగాన్ని ఏదో ఒక ప్రయోజనం కోసం ఉ పయోగిస్తారు. కొట్టారు స్థానికులైన కుంచన్‌కుట్టి, లక్ష్మి దంపతులు కొబ్బరి చిప్పలను అందమైన కళాఖండాలుగా మారుస్తున్నారు. ఉ పాధినీ పొందుతున్నారు. టీ కప్పులు, ప్లేట్లు, స్పూన్ల వంటి రోజువారీ వినియోగ వస్తువులే కాక, బొమ్మలు, అలంకరణ వస్తువులు వంటి ఎన్నో అద్భుతమైన కళారూపాలను సృష్టిస్తున్నారు. 72 ఏళ్ల కుంచన్‌కుట్టి వ్యవసాయం చేసేవారు. 2004లో కోర్టు వివాదం



కారణంగా అతని పొలం బంజరుగా మారింది. దాంతో ఉపాధి కోసం ఆ జంట అనేక పనులకు ప్రయత్నించింది. ఆ సమయంలో కుంచన్‌కుట్టి మేనల్లుడు కొబ్బరి చిప్పలతో కోతుల బొమ్మలు చెక్కగలవా మావయ్యా అని అడిగాడు. కుంచన్‌కుట్టికి ఎప్పుడూ కొత్త ప్రయోగాలు చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం అంటే ఆసక్తి. మేనల్లుడు అడిగిన విషయాన్ని సవాలుగా తీసుకున్నారు. భార్య సహకారంంతో కొన్ని రోజుల్లోనే ఒక పరిపూర్ణ కోతిని రూపొందించారు. మరికొన్ని ప్రయోగాల తర్వాత తన ఆసక్తినే ఆదాయ మార్గంగా మార్చుకున్నారు. కేరళ ప్రభుత్వ రాష్ట్ర పేదరిక నిర్మూలన మిషన్ (స్పెమ్)-2000 ద్వారా అమలు చేయబడిన పేదరిక నిర్మూలన మహిళా సాధికారత కార్యక్రమం 'కుటుంబశ్రీ'లో భాగమయ్యారు. కొబ్బరి చిప్పల నుండి కళాఖండాలను తయారు చేయడానికి యంత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు కోసం స్పెమ్ రూ.అరవై వేల రుణాన్ని అందించింది. వివిధ జిల్లాల్లో ప్రతి నెలా సరస్ ఫెయిర్‌లో వారి స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి సహకరించింది. "ఈ ఫెయిర్ మాకు స్థిరమైన ఆదాయాన్ని అందించింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు వంటి ప్రదేశాల్లో హస్తకళలను ప్రదర్శించి, విక్రయించే అవకాశాలను స్పెమ్ మాకు అందించింది. కరోనా తర్వాత ఇప్పుడిప్పుడే అమ్మకాలు పుంజుకుంటున్నాయి" అంటున్నారు లక్ష్మి.

కుంచన్‌కుట్టి, లక్ష్మి కలిసి కొబ్బరి చిప్పలతో చెవిపోగులు, కీచైన్లు, గరిటెలు, ఫ్లవర్ వాజ్‌లు, దేవతలు, జంతువుల విగ్రహాలు, కస్టమర్ సూచించే ఏ వస్తువునైనా తయారు చేస్తున్నారు. "కట్లరీ వస్తువులు, చేపల విగ్రహాలను కస్టమర్లు ఎక్కువగా ఇష్టపడతారు. వారినుండి ఎక్కువ ఆర్డర్లు పొందుతాము. ఆర్డర్లన్నీ 'కుటుంబశ్రీ' ద్వారా తీసుకోవడం వల్ల కొరియర్ కోసం అదనంగా చెల్లించాల్సిన అవసరం ఉండదు. వారు ఆర్డర్లు సేకరించి మాకు అడ్రస్‌లు పంపుతారు. మేము వస్తువులను చెక్కి, ప్యాక్ చేసి పోస్ట్ ద్వారా పంపుతాము" అని వివరిస్తున్నారు కుంచన్‌కుట్టి.వస్తువులను తయారుచేసే ప్రక్రియ మొత్తం సమయం, శక్తిపై ఆధారపడి ఉంటుంది అంటోంది ఈ జంట. "తిరువనంతపురంలో ఒక ఉత్సవంలో ప్రదర్శన తర్వాత మాకు 15 చేపల విగ్రహాల కోసం ఆర్డర్ వచ్చింది. వాటి తయారీకి చాలా రోజులు పట్టింది. కస్టమర్ ఆలస్యం గురించి ప్రశ్నించారు. అప్పుడు మేము మా పని విధానమంతా వివరించాం. ఆయన మా పనిని సులభతరం చేయడానికి కొత్త యంత్రాలను సూచించారు. వాటితో మా పని సులభమైంది" అంటున్నారు.వీరు టోకు వ్యాపారుల నుండి లేదా సమీపంలోని పొలాల నుండి కొబ్బరి చిప్పలను సేకరిస్తారు. "ముడిసరుకు నాణ్యతను బట్టి వస్తువులు దీర్ఘకాలం మన్నుతాయి. ఎండిన కొబ్బరి చిప్పలు ఈ ప్రక్రియకు పనికిరావు. అవి త్వరగా విరిగిపోతాయి. ముఖ్యంగా స్పూన్లు, గరిటెలను తయారు చేయలేము. టీ కప్పులు, గిన్నెలను చేసేటప్పుడు మంచి ఆకారం రావు. కాబట్టి ముడిసరుకు ఎంపిక చాలా ముఖ్యం. వంద కిలోల ముడిసరుకు కొనుగోలు చేస్తే అందులో డెబ్బై కిలోలు మాత్రమే ఉపయోగకరంగా ఉంటుంది. ఉత్పత్తి, పరిమాణాన్ని బట్టి వస్తువుల ధర రూ.50 నుండి రూ.వెయ్యి వరకు ఉంటుంది" అని లక్ష్మి చెప్తున్నారు. ప్యాకేజింగ్ సమస్య కారణంగా ఇప్పటివరకు తమ ఉత్పత్తులను కేరళ బయట విక్రయించలేకపోయారు. స్పెమ్ నుంచి ఉత్తర్వులు తీసుకొని త్వరలో భారతదేశం అంతటా కొరియర్ చేస్తాం" అంటున్నారు కుంచన్‌కుట్టి, లక్ష్మి దంపతులు.

# పశ్చిమ దేశాలకు మానవహక్కులు ఒక సాకు..!

ఎదుటివారికి చెప్పేటందుకే నీతులు. చరిత్రలో నీతి తప్పిన వారిని చూస్తే పశ్చిమ దేశాలకు మరొకటేదీ సాటి రాదు. మానవహక్కుల వంటి అంశాలను ఆయుధాలుగా చేసుకొని తమకు లొంగనివారి మీద దాడులు చేస్తుంటాయి. వాటికి భంగం కలిగించటంలో అవే ముందుంటాయి. ఒక నాడు సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ను భ్రష్టుడు, అక్కడ మానవహక్కులు లేవు అని ధ్వజమెత్తిన అమెరికా అధినేత జో బైడెన్ ఇప్పుడు అతగాడినే కౌగలించుకున్నాడు. సౌదీ జర్నలిస్టు జమాల్ ఖషోగ్గీని సల్మానే టర్కీలో హత్య చేయించినట్లు చెప్పిన అమెరికా 2018 తరువాత ఆ దేశంతో దౌత్య సంబంధాలను కూడా తెంచుకుంది. తరువాత సౌదీ గానీ, రాజుగానీ మారిందేమీ లేదు. ఇస్తాంబుల్‌లోని సౌదీ కాన్సులేట్‌లో 2018 అక్టోబరు రెండున ప్రవేశించిన ఖషోగ్గీని అక్కడే హత్య చేయటం వెనుక సౌదీ రాజు హస్తం ఉందని సీఐఏ ఒక నివేదికను బైడెన్‌కు అందచేసింది. జోబైడెన్ సౌదీ పర్యటనపై అమెరికా డెమొక్రటిక్ సోషలిస్టు బెర్నీశాండర్స్ మాట్లాడుతూ "చూడండి, వందబిలియన్ డాలర్ల ఆస్తికలిగిన కుటుంబమది, అది ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తుంది, మహిళలను మూడో తరగతి పౌరులుగా చూస్తుంది. తన ప్రత్యర్థులను జైలుపాలు చేస్తుంది, మట్టుపెట్టిస్తుంది." అలాంటి దేశాన్ని సందర్శించి పాలకుడితో చెట్టపట్టాలు వేసుకుంటారా అని విమర్శించాడు. నాలుగు రోజుల మధ్య ప్రాచ్య పర్యటనలో జో బైడెన్ సాధించిందేమిటి అన్నది ఒక అంశమైతే తమకు అవసరమైతే గతంలో చెప్పిన మాటలను దిగమింగుతాడని స్పష్టమైంది. ఇదంతా ఎందుకు అంటే రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసమే.

అమెరికాలో ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం నాలుగుదశాబ్దాల గరిష్టాన్ని తాకింది. అవి పెరిగే కొద్దీ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అధికారపార్టీకి ఆమేరకు ఓట్లు తగ్గేందుకు సెగతగలనుందనే వార్తలు. మరోవైపున పశ్చిమాసియాలో రష్యాకు మద్దతుదారుగా ఉన్న ఇరాన్‌ను కట్టడి చేసేందుకు, చమురు ఉ త్పత్తి, సరఫరాలను పెంచి రష్యాను ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బతీసేందుకు బైడెన్ విఫల పరటన చేశాడని, ఖాళీ చేతులతో వెళ్లాడని విశ్లేషిస్తున్నారు. ఇప్పుడున్నదాని కంటే అదనపు ఉత్పత్తికి ఎలాంటి హామీ లేదని, ఇప్పటికే రోజుకు పదమూడు మిలియన్ పీపాలకు పైగా ఉత్పత్తి చేస్తున్నట్లు సౌదీ రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ చెప్పాడు. అమెరికోసం చైనానో చైనా కోసం అమెరికానో వదులు కోవటం తమ విధానం కాదని, ప్రజలతో వారధి నిర్మిస్తామని సౌదీ విదేశాంగమంత్రి అదెల్ అల్ జుబైర్ చెప్పాడు. బైడెన్ పర్యటన తరువాత రష్యా అధినేత పుతిన్ ఇరాన్ వెళు తున్నాడు. బైడెన్‌తో భేటీ తరువాత సౌదీ రాజు సల్మాన్ మాట్లాడుతూ తమ భేటీలో జర్నలిస్టు జమాల్ ఖషోగ్గీ హత్య ప్రస్తావన గురించి చెబుతూ... "జరిగింది విచారకరం, అలాంటివి పునరావృతం కాకుండా చట్టపరంగా అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. ప్రపంచంలో అలాంటి ఉదంతాలు ఎక్కడైనా జరగవచ్చు. ఇరాక్‌లోని అబూ గ్రాయిబ్ జైల్లో ఖైదీలపై చిత్రహింసల వంటి అనేక తప్పిదాలకు అమెరికా పాల్పడలేదా" అని ఎదురు ప్రశ్నించాడు. అమెరికా పథకంలో భాగంగా రష్యాతో వైరం పెంచుకున్న ఐరోపా దేశాలకు ఇంధన సరఫరాలు తగ్గాయి. వేసవి తరువాత చలికాలంలో వెచ్చదనానికి అవసరమైన చమురును ఎక్కడి నుంచి తెచ్చుకోవాలా అని ఐరోపా చూస్తోంది. ఈ క్రమంలో ఐరోపా సమాఖ్య కూడా ప్రాణ, విత్త, మానభంగములందు ఆడితప్పవచ్చు అన్నట్లుగా మానవహక్కులను ఇంధనం కోసం కొంతకాలం పక్కన పెట్టేందుకు పూనుకుంది. ప్రజాస్వామ్యం లేదు, మానవ హక్కులు మృగ్యం అని ఏ దేశాల గురించైతే చెప్పారో ఇప్పుడు ఇంధనం కోసం వాటినే ఆశ్రయిస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పాలకుల నిరంకుశ చర్యల గురించి తెలిసిందే. అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నిహయన్ పారిస్ పర్యటనకు వెళితే రాచమర్యాదలు జరిపారు. ఇంధన పథకాల్లో పెట్టుబడుల గురించి వారు చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ముఖ్యమైన మిలిటరీ, వ్యూహాత్మకంగా గట్టి బంధం ఉందనేందుకు ఇది నిదర్శనమని, మానవహక్కుల సమస్యల కంటే ఇంధన భద్రతకు ఫ్రాన్స్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు. పశ్చిమ దేశాలన్నీ సిరియాపై అమలు జరుపుతున్న ఆంక్షలన్నింటినీ ఎమిరేట్స్ వ్యతిరేకించటమే కాదు, వాటిని ఎత్తివేయాలని కోరుతున్నా, అదేమీ తెలియనట్లు ఫ్రాన్స్ ఉంది. తాము నిరంకుశ పాలకుడిగా వర్ణిస్తున్న అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇలహామ్ అలియెవుతో ఐరోపా సమాఖ్య (ఇయు) అధ్యక్షురాలు ఉర్సులా వాండెన్ లెయన్, ఇంధన కమిషనర్ కద్రి సిమ్సన్ అజర్‌బైజాన్ రాజధాని బాకులో చర్చలు జరిపారు. ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. సహకార మండలిని ఏర్పాటు చేశారు. వాటి ప్రకారం ఏటా 20బిలియన్ ఘనపుటడుగుల గాస్‌ను సరఫరా చేస్తారు. ఇప్పుడున్న సహజవాయు సరఫరా 2021లో 8.1బిసిఎంలను ఈ ఏడాది ఆఖరుకు 12బిసిఎంలకు పెంచుతారు. ఈ సంప్రదింపుల సందర్భంగా గతంలో ఇయు లేవనెత్తిన మానవహక్కుల అంశం ఏమైందని విలేకర్లు అడగ్గా తగు సమయంలో వాటిని లేవనెత్తుతామని, ఇప్పుడు కేవలం ఇంధన సహకారంపైనే కేంద్రీకరించినట్లు ఇయు అధికారులు సమర్థించుకున్నారు. తమ గురించి మంచిగా చెప్పేందుకు ఐరోపా రాజకీయవేత్తలకు అజర్‌బైజాన్ అక్రమంగా ఐరోపా బాంకుల ద్వారా మూడుబిలియన్ డాలర్లు చెల్లించినట్లు జర్నలిస్టుల బృందం వెల్లడించింది.

ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి రష్యా, చైనాలు మినహా ఇతర దేశాల గురించి గతంలో పశ్చిమ దేశాలు గతంలో ప్రస్తావించిన మానవహక్కుల అంశాలను పక్కన పెట్టేశారు. ప్రపంచ వ్యాపితంగా ప్రజాస్వామ్యం, మానవహక్కుల ఉల్లంఘనల గురించి 2020-24 కార్యాచరణ ప్రణాళికను ఐరోపా సమాఖ్య ప్రకటించింది. నూతన ఇంధన విధానంలో వాటి ప్రస్తావన లేకుండా చేశారు. ఇది ఐరాస నిరంతర అభివృద్ధి లక్ష్యాలకు లోబడి రూపొందించిన న్యాయమైన, సమగ్ర ఇంధన విధానం అని సమర్థించుకున్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి నిత్యం కబుర్లు చెప్పే ఐరోపా అగ్రదేశాలు ఇప్పుడు దానికి హాని కలిగించే బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తికి పూనుకున్నాయి. దానికి రష్యాను దోషిగా చూపుతున్నాయి. రష్యా కోరుతున్నట్లుగా దాని భద్రతకు హామీ కల్పిస్తే ఉక్రెయిన్‌పై మరుక్షణమే దాడులు ఆగుతాయి, ఐరోపాకు అవసరమైన ఇంధనం రష్యా నుంచి లభిస్తుంది. కానీ వాటికి కావాల్సింది అది కాదు, ఆధిపత్యం. అందుకోసం మానవహక్కులు మంటగలిసినా, పర్యావరణానికి భంగం కలిగినా అమెరికా కూటమి దేశాలకు పట్టదు. గాస్ సరఫరాలో ఆటంకాల కారణంగా జర్మనీలో కూడా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి మరోసారి పెరుగుతోందని జర్మన్ ఛాన్సలర్ షఉల్జ్ చెప్పాడు. ఒకవైపు రష్యాను దెబ్బతీసేందుకు తమతో సహకరించాలని జో బైడెన్ గతవారంలో సౌదీ అరేబియాను కోరాడు. కానీ అదే సౌదీ తన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన(డీజిలుకు దీనికి కొద్ది తేడా ఉంటుంది) ఇంధనాన్ని రష్యా నుంచి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకొంటోంది. దీనిలో కొంత భాగం తన రేవులకు వచ్చే ఓడలకు ఇంధనంగా కూడా అమ్ముతోంది. ఇది గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ ఉక్రెయిన్ వివాదం తరువాత దిగుమతులు పెరిగాయి. గతేడాది ఏప్రిల్-జూన్ మాసాల్లో 3,20,000 టన్నులు దిగుమతి చేసుకుంటే ఈ ఏడాది అదే కాలంలో 6,47,000 టన్నులకు పెరిగింది. గతేడాది మొత్తంగా పదిలక్షల 50 వేల టన్నులు దిగుమతి చేసుకుంది. దీని వలన చమురును శుద్ధి చేసే ఖర్చు తగ్గుతుంది. తన చమురును అధిక ధరకు ఎగుమతి చేసుకోవచ్చు.మరో వైపు అమెరికా పెత్తనం చెల్లదు అనే సందేశాన్ని పంపవచ్చు. చమురు ఉత్పత్తిలో ఒపెక్, ఇతర దేశాల్లోని రష్యాతో ఇప్పటి వరకు సౌదీకి మంచి సంబంధాలే ఉన్నాయి.

ఉక్రెయిన్‌పై దాడి చేస్తున్నదనే సాకుతో తనపై పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలకు ప్రతిగా రష్యా కూడా కొన్ని ప్రతిచర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. (నోవోరోస్సిక్ రేవు) నల్లసముద్రం వరకు ఈ లైన్ ఉంది. దీనిలో పశ్చిమ దేశాలు, ఆసియా, రష్యాకు చెందిన కంపెనీలు భాగస్వాములు. వివాదం తలెత్తిన తరువాత ఈ పైప్‌లైన్‌లో ఒక భాగస్వామి కజకస్తాన్ ఐరోపా దేశాలకు చమురు సరఫరాలను పెంచుతున్నట్లు ప్రకటించింది.దీంతో జూలై ఆరు నుంచి 30రోజులపాటు కజకస్తాన్ చమురు సరఫరా నిలిపివేస్తామని రష్యా ప్రభుత్వం ప్రకటించింది.

# పటిష్టంగా వికలాంగ హక్కుల చట్టం అమలు




కాకినాడ:వికలాంగుల హక్కుల చట్టం-2016 పటిష్టంగా అమలు అయ్యేలా రెవెన్యూ, పోలీస్, వికలాంగులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, ఐసిడిఎస్ తదితర సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ డిఆర్ఓ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి వికలాంగుల హక్కుల చట్టం-2016, చట్టం పటిష్ట అమలుకు రూపొందించిన నియమావళి అమలుపై సమన్వయ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం-2016లోని సెక్షన్ 72 మేరకు వికలాంగుల హక్కుల పరి రక్షణ, సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలో జిల్లా ఎస్‌పి, ఆసుపత్రి సేవల సమన్వయకర్త, డిఆర్‌డిఎ పీడీ, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి, ఎల్‌డిఎం, మెప్మా పీడీ, ఐసిడిఎస్ పీడీ తదితరులతో పాటు విక లాంగుల సామాజిక స్థితిగతులు, అభివృద్ధిపై అపార అనుభవమున్న వారిని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కూడా కమిటీలో సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ ఆరు నెలలకోసారి సమావేశమై చట్టం అమలు పురోగతిపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. వికలాంగు లపై వివక్ష ఏ రూపంలో ఉన్నా తొలగించాల్సిందేనని వారి అర్జీల పరిష్కారానికి ప్రతి శాఖ నోడల్ అధికారిని నియ మించాలని ఆదేశించారు. వారికి విద్య, వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. వారిలో నైపు ణ్యాలు పెంపొందించి వారు ఉపాధి అవకాశాలు పొందేలా, క్రీడల దిశగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. కార్యా లయాల్లో వారు పనిచేసేందుకు అనువైన వాతావరణం కల్పించాలన్నారు. పాఠశాలల్లో భవిత కేంద్రాలను పటిష్టం చేసేందుకు కషిచేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విక లాంగులకు అందుబాటులో ఉన్న పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించి, వాటిని సద్వినియోగం చేసు కునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఆర్.రమేష్, డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.విష్ణువర్ధిని, డిఎస్‌పి రాంబాబు, డిప్యూటీ డిఇఒ డేనియల్‌రాజు, జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడి రామారావు, ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ప్రతినిధి ఎస్.అప్ప లనాయుడు, మహర్షి సాంబమూర్తి, వికలాంగ బాలికల రెసి డెన్షియల్ స్కూల్ హెచ్ఎం ఎం.సుబ్బలక్ష్మి హాజరయ్యారు.

# బిజెపి నిర్వాకంతో ఉపాధి నిర్వీర్యం



విఆర్.పురం: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండలంలోని రేఖపల్లి పంచాయతీ ముమ్మిడివరం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలను పంచి, బిజెపి విధానాలపై ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. పనిప్రదేశంలో టెంట్లు, తాగునీరు వైద్య సౌకర్యాలు కల్పించాలని, గునపాలు, పారలు వంటి ఉపాధి పనిముట్లు అందించాలని, ఉపాధి కూలీలకు వేసవి బోనస్ అందించాలని కోరారు. ముమ్మిడివరం గ్రామాన్ని 41.5 కాంటూరులో చేర్చి, అటవీశాఖ ఆగడాలను అరికట్టాలని, సాగుభూములకు పోడుపట్టాలు ఇవ్వాలని కోరారు. బోయ/వాల్మీకి, బెంతుఒరియాలను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని ఆమోదించకుండా తిప్పిపంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ సెక్రటరీ కురసం నాగేశ్వరరావు, చిక్కాల గ్రామస్తులు పాల్గొన్నారు4న 'చలో చింతూరు' వాల్ పోస్టర్లు ఆవిష్కరణ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చేనెల 4న చింతూరులో నిర్వహించే బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి స్వర్ణ కోరారు. గన్నవరం గ్రామంలో సిపిఐ, సిపిఎం జిల్లా, మండల నాయకులు ఆధ్వర్యంలో చింతూరు బహిరంగసభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. బహిరంగసభకు చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రచారభేరిలో భాగంగా గ్రామాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, గన్నవరం ఎంపిటిసి కంటెరాజు, సిపిఎం ఎటపాక మండల కార్యదర్శి ఐవి., సిపిఐ జిల్లా నాయకులు వాసం రాము, సిపిఎం ఎటపాక మండల నాయకులు ఆకిశెట్టి రాము, సోందె రామారావు, సిపిఐ నాయకులు వల్లభనేని సత్యనారాయణ పాల్గొన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం ఆధ్వర్యంలో సుంకరమెట్ట వారపు సంతలో ప్రచార బేరి జీపు జాతలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు, మండల నాయకులు పొద్దు బాలదేవ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వివి జయ మాట్లాడారు. మోడీని అధికారం నుండి గద్దెదించి దేశ సంపదను కాపాడాలని పిలుపునిచ్చారు. గిరిజన చట్టాలు, హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని తెలిపారు. .నూతన అటవీ పాలసీ విధానం తీసుకొచ్చి గిరిజనులను అడవి నుండి గెంటివేయాలని ప్రయత్నం చేస్తుందని, తక్షణమే ఈ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశంలో మూడోసారి అధికారంలో రావాలని ప్రయత్నిస్తుందని అన్నారు. విశాఖ స్టీల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పాంగి రామన్న, బుజ్జి బాబు, కె.బుజ్జిబాబు, జోషి, అప్పన్న, నానిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో మలేరియా కట్టడి : కలెక్టర్




హెల్త్ యూనివర్శిటీ:మలేరియా వ్యాప్తికి గల కారణాలపై అవగాహన కలిగి నివారణా చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉ ందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మలేరియా శాఖ ఆధ్వర్యంలో పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన అవగాహనా ర్యాలీని కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం అవసరం అన్నారు. మలేరియా వ్యాధి నివారణ చర్యలు ప్రతి ఇంటి నుండి ప్రారంభంకావాలన్నారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు.ఇంటి పరిసరాల్లోని మురికి కాలువలో చెత్తా చెదారం నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురికి నీరు ఎప్పుడూ పారేటట్లు చూడాలని ఇంటి పరిసరాలలో ఖాళీ టైర్లు, సీసాలు, కొబ్బరి బొండాలు తదితర పరికరాల్లో నీటి నిల్వ ఉండి దోమలు పెరుగుదలకు దోహదం చేస్తాయని పనికిరాని వస్తువులను తొలగించి నీరు నిలువ ఉ ండకుండా చర్యలు తీసుకుంటే దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ సందేశ్, డాక్టర్ చెన్నకేశవ ఆధ్యర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందేశ్ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్యాంసుందరరావు, పిహెచ్ఎన్ లక్ష్మి, హెచ్‌వి భవాని,

హెల్త్ అసిస్టెంట్‌లు సురేష్, నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-వత్సవాయి: ఇంటి పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వత్సవాయి ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ సుష్మా ప్రియదర్శిని అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వత్సవాయిలో ర్యాలీ నిర్వహించారు. దోమల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు.

# 26 ప్రాంతాల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలు



హైదరాబాద్: 'రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు వాహనాలకు పెద్దపీట వేస్తున్నందున పౌరసరఫరాల సంస్థ గోదాములు, పెట్రోలు బంకుల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న ఆరు నెలల్లో కొన్నింటినైనా సిద్ధం చేయాలని ఆయన సూచించారు. పౌరసరఫరాల శాఖ, సంస్థల విద్యుత్తు బిల్లులను కనిష్ఠ స్థాయికి తేవాలన్నది లక్ష్యమని వెల్లడించారు. విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రాలు, సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుపై టెడ్కో, తెలంగాణ సోలార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఇక్కడి పౌరసరఫరాల భవన్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్ మాట్లాడుతూ..'సంస్థకున్న మూడు పెట్రోలు బంకులు, 26 గోదాముల్లో ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి. అన్ని జిల్లా కార్యాలయాలనూ అందుకు అనువుగా మార్పులు చేయాలి. హైదరాబాద్‌లోని పౌరసరఫరాల కార్యాలయంలో అనుకూలత ఉన్నందున తక్షణం అక్కడ సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని 3వేల రైస్‌మిల్లులనూ ఇలా సిద్ధం చేసుకుంటే వాటిపై ఆర్థిక భారం తగ్గుతుంది. ఒక్కో మిల్లు ద్వారా కనీసం 500 కేవీ సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. అక్కడ వినియోగించేది 250 కేవీకి మించదు. మిగులు విద్యుత్తునంతా ప్రభుత్వానికి విక్రయించే వెసులుబాటు ఉంది. వ్యవస్థ ఏర్పాటుకయ్యే వ్యయంలో 70 శాతం సబ్సిడీ లభిస్తుంది. కేవలం 30 శాతమే భరించాల్సి ఉంటుంది. ఆ దిశగా మిల్లర్లను ప్రోత్సహించాలి' అని రవీందర్‌సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య, తెలంగాణ సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్, అధికారులు భాస్కర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో భవిష్యత్తు అంధకారం




భవానీపురం: కేంద్రంలోని బిజెపి పాలనలో దేశ భవిష్యత్తు అంధకారంగా మారిందని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమంలో భవానీపురం బ్యాంక్ సెంటరు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు తూట్లు పొడుస్తుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారన్నారు. పార్లమెంట్లో అదానీ అంశంపై సమాధానం చెప్పమన్నందుకు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు, నివాసం కూడా ఖాళీ చేయటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ప్రజా సంపదను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, బుద్దే రాజ, ఓర్సు భారతి, చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, డి పుష్ప, ఎం.సాయికుమార్, టి.పూర్ణయ్య, బి.రవి కుమార్, ఏర్రసాని జొసఫ్, రంగారావు, సిపిఎం నాయకులు ఇ.వి.నారాయణ, ఎస్.సుబ్బారెడ్డి, బి.అచేశ్వరావు, శంకర్, కె. సూరిబాబు, కష్ణారెడ్డి, వెంకట్రావు (చౌదరి), మురళి తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-ఎ.కొండూరు: సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి కోడూరు, మారేపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, ఎస్‌కె కరీముల్లా, సిపిఎం నాయకులు పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మి రెడ్డి, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని మంగొళ్లు గ్రామంలో ప్రచారభేరి నిర్వహించారు. గ్రామంలో బస్సు స్టాండ్ సెంటర్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం, ఎలిమెంటరీ స్కూలు, లైబ్రరీ సెంటర్, మాజీ సర్పంచ్ బజారు, ఎస్సీ కాలనీ, మసీదు సెంటర్ అంబేద్కర్ సెంటర్, వీఆర్వో కార్యాలయం మీదుగా గ్రామంలో తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.రాము, కనకపూడి పటేల్, గ్రామ కార్యదర్శి దేవినేని లక్ష్మీనారాయణ, అన్నేపాక ఏసోబు, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-తిరువూరు: సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి మంగళవారం అక్కపాలెం, మునుకుళ్ల, రాజుగూడెం, పెద్దవరం గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.ప్రభాకరరావు, సిపిఐ నాయకులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నాగుల మీరా, వన మాలి, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి ఆశ వర్కర్లు సన్నద్ధం కండి



గుంటూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధనకు ఆశ వర్కర్లు పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలు పునిచ్చారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో కె.లక్ష్మి అధ్యక్షతన జరిగింది. నేతాజి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు వేతనాలు పెంచామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అలవిగాని పనిభారాన్ని మోపి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని విమర్శించారు. ఫలితంగానే రాష్ట్రంలో ఇటీవల ఇద్దరు ఆశ వర్కర్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తున్నారని, రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఏమీ లేకుండా 60 ఏళ్లకు రిటైర్మెంట్ చేస్తున్నారని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆశా వర్కర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు పూర్తవుతున్నా ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ తదితర పథకాల కార్మికులకు ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని, కాకులను కొట్టి గద్దలను మేపుతున్న విధంగా మోడీ పాలన ఉందని మండిపడ్డారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జ్యోతి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సెలవుల సౌకర్యం లేదని, నిర్దిష్టమైన పని గంటలు లేవని, అన్ని పనులూ అధికారులు పైస్థాయి ఉద్యోగులు ఆశా వర్కర్లపై నెట్టి వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఐక్యమై ప్రతిఘటించడం ద్వారానే హక్కులను కాపాడుకోగలరని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు స్వర్ణకుమారి, టి.ధనలక్ష్మి, డి.పద్మావతి, కె.శ్యామల పాల్గొన్నారు.

# సుస్థిర ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత




రాజమహేంద్రవరం:సుస్థిర ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సుస్థిర ఆరోగ్య అభివృద్ధి లక్ష్యాల అంశాలపై జాయింట్ కలెక్టర్ తేజ్ భర త్‌తో కలిసి కలెక్టర్ విద్య, వైద్య మహిళా సంక్షేమ అధికారులతో సమీక్షిం చారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12,204 మంది గర్భిణులను గుర్తించా మన్నారు. వీరికి రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని స్త్రీ, శిశుసంక్షేమం, వైద్యాధికారులను ఆదేశించారు. గర్భధారణ సమయంలో, పెరుగుతున్న పిండానికి, అలాగే తల్లికి తగినన్ని పోషకాలను, ఆక్సిజన్ అందించడానికి అనుగుణంగా అధిక స్థాయిలో రక్త ఉత్పత్తి అవసరం అన్నారు. గర్భధారణ సమయంలో తక్కువ స్థాయిలో హిమోగ్లోబిన్ 11 శాతంకు కంటే తక్కువ ఉండకుండా పోషక విలువలు ఉన్నా మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లాలో తగిన వయస్సు కంటే బరువు తక్కువగా ఉన్నవారు 2,760 మందిని, కుంగిపోయిన పిల్లలు 4,585 మంది గుర్తించమన్నారు. వీరిలో తీవ్ర అనిమియ లోపం కలిగిన వారికి వైయస్ఆర్ ప్రత్యేక పోషకతతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా వైద్యులు ప్రతి నెలా పరీక్షలు నిర్వహించి వారికి ఎటువంటి పోషకారాన్ని అందించాలో సూచించాలన్నారు. వైద్యులు ప్రతి నెలా పరీక్షలు నిర్వహించడం వల్ల పిల్లల ఆరోగ్య పరిస్థితులు మెరుగుప డటంతో పాటు వారిలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు.

# సంఘటిత పోరుతో సమస్యల పరిష్కారం

పంగులూరు: కార్మికులంతా ఐక్యమై సంఘటితంగా పోరు సల్పితే సమస్యలు పరిష్కారం అవుతాయని, సిఐటియు బాపట్ల జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామాంజనేయులు అన్నారు. సిఐటియు పంగులూరు మండల మహాసభ పంగులూరులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామాంజనేయులు మాట్లాడుతూ, సమస్యలతో సతమతమయ్యే కార్మికులంతా ఐక్యం కావాలని కోరారు. గ్రామాల్లో ఉండే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అందరూ ఐక్యమై పనిచేయాలని అన్నారు. కార్మికులు ఐక్యం కాకుండా ఉండేందుకు, వారి పోరాటాలను విచ్ఛిన్నం చేసేందుకు పాలక పక్షాలు ప్రయత్నం చేస్తాయని, వాటిని తిప్పికొట్టి కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే, గ్రామాలు మొత్తం ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందేనని, అధికారులు కార్మిక హక్కులను కాలరాయకుండా, వారి హక్కులను కాపాడాలని అన్నారు. పంగులూరు మండలంలో కార్మికులకు అండగా ప్రజా సంఘాలు ఉ న్నాయని, సిఐటియును బలపరుచుకుని ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని రామాంజనేయులు కోరారు. ఈ సభకు పంచాయతీ కార్మికుడు నూతల పాటి బాబురావు అధ్యక్షత వహించగా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తల పనేని రామారావు తదితరులు మాట్లాడారు. తిప్పికొట్టి కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే, గ్రామాలు మొత్తం ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందేనని, అధికారు లు కార్మిక హక్కులను కాలరాయకుండా, వారి హక్కులను కాపాడాలని అన్నారు.పంగులూరు మండలంలో కార్మికులకు అండగా ప్రజా సంఘాలు ఉన్నాయని, సిఐటియునుమహాసభ సందర్భంగా పంగులూరు మండల పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గుడిపాటి మల్లారెడ్డి, అధ్యక్షులుగా సంపెంగల వెంకటరావు, కార్యదర్శిగా నూతల పాటి బాబురావు, సభ్యులుగా దేవరకొండ శ్రీను, పాలపర్తి ఏడుకొండలు, సందిపోగు ఇర్మియా, కట్టా ఇర్మియా, నూతలపాటి డొనేష్, పాటిబండ్ల మత్తయ్య, మట్టకొయ్య సుబ్బారావు, వలేరు సుబ్బయ్యలను ఎన్నుకున్నారు.



## 'ఉపాధి' కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి



ఉరవకొండ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.వజ్రకరూరు మండల పరిధిలోని కడమలకుంట గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిదన్నారు. ఈ చట్టాన్ని నమ్ముకుని సుమారు నాలుగు లక్షల మందికిపైగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కేంద్రం పూనుకోవడం బాధాకరమన్నారు. చట్టంలో కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి సమ్మర్ అలవెన్స్, అదనపు వేతనాలను రద్దు చేసిందన్నారు. ఎండలు విపరీతంగా ఉండడంతో ఉపాధి కూలీలు పనులు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పనులు చేసే ప్రదేశంలో వెంటనే షామియానాలు ఏర్పాటు చేయడంతోపాటు మెడికల్ కిట్, ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. త్వరగా బిల్లులు అందేలా చర్యలు చేపట్టారని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అంతర్గత రహదారుల విస్తరణకు ప్రాధాన్యత



అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని అంతర్గత రహదా రుల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ మొహమ్మద్ వసీం తెలిపారు. నగరంలోని లక్ష్మీనగర్ నాగల కట్ట వద్ద రూ. 1.20 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సిఎం జగన్ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు, కల్వర్టుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అంతేగాకుండా నగర చరిత్రలోనే తొలిసారిగా నగరాభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్ రూ. 25 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో చేసే పనులకు టెండర్ల ప్రక్రియను పూర్తయిందని త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, ఖాజా, రఫీ, ఎఇ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో 'మా నమ్మకం నువ్వే జగన్'



భట్టిప్రోలు: మండల కేంద్రం భట్టిప్రోలులో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసిన పథకాల గురించి వివరించారు. ప్రతి కుటుంబానికి అందజేసిన మొత్తం నగదు, పొందిన లబ్ధిని కరపత్రం రూపంలో అందించారు. మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, ఎంపిటిసి కె పిచ్చయ్య శాస్త్రి, పద్మావతి, నాయకులు చెన్నయ్య, అరుణ్ శాస్త్రి, బి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పాలకొల్లు రైల్వే గేటు వద్ద ప్రారంభమైన పనులు..

పాలకొల్లు: పాలకొల్లు రైల్వే గేటు మరమ్మతు పనులు ఉదయం 9:30 గంటలకు ప్రారంభించారు. రైల్వే అధికారుల నిర్ణయం వరకు తిరిగి 27వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు గేటును తిరిగి తెరుస్తారు. రైల్వే క్వార్టర్స్‌కు సంబంధించి మురుగుకు వెళ్లేందుకు రెండు పెద్ద సిమెంట్ పైపులుపెట్టే అవకాశం ఉండటంతో గేటును మూడు రోజులపాటు మూసి వేస్తున్నారు. ఇప్పటికే గేటు దగ్గర రోడ్డు అధ్వానంగా తయారైంది. రైల్వే జోనల్ మెంబరు జక్కంపూడి కుమార్ రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసిన మేరకు గేటు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు .2 వ ట్రాక్ కు కూడా ఐరన్ షీట్లు వేస్తున్నట్లు రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



# తగ్గిన రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం

విజయనగరం :రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించింది. నాలుగేళ్లుగా ఏటా తగ్గుతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఎప్పుడూ లేని నిబంధనలను ఈ ప్రభుత్వం తెరపైకి తీసుకురావడమే ఈ పరిస్థితికి కారణమని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. జిల్లాలో వందలాది మంది ఈ వ్యాపారంపై ఆధారపడి బతుకుతున్నారు. భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరగక అప్పులు చేసుకుని జీవనం సాగిస్తున్నవారు ఉన్నారు. మరోవైపు అపార్ట్‌మెంట్, గ్రూప్‌హౌస్‌ల నిర్మాణం కూడా ఎక్కడికక్కడ ఆగిపోయే పరిస్థితి నెలకొంది. నిర్మాణ వ్యయం పెరిగిపోవడం ఒక ఎత్తయితే.. నిబంధనలు గుదిబండగా మారుతున్నాయి. పదేళ్లు దాటి 40 ఏళ్లుగా ఉన్న పంచాయతీ లే అవుట్‌లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా నిబంధనలు పెట్టడంతో కొనుగోలు దారులు రాక, అమ్మకాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రోడ్డు నిబంధనలు అమల్లోకి తీసుకురావడం, వీఎంఆర్‌డీఏ అనుమతులు తప్పనిసరి చేయడం, పాత లేవుట్‌లు కొనుగోలు చేసేందుకు కూడా ముందుకు రాకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తంభించింది. ఈ ప్రభావం రిజిస్ట్రేషన్ శాఖపై పడింది. గతంలో వున్న గ్రూప్‌హౌస్ కొనుగోలులో కూడా ప్లాన్ అనుమతులు తప్పనిసరి చేయడంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. రాజాం, బొబ్బిలి, భోగాపురం, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, నెల్లిమర్ల, ఎస్.కోట, తెర్లాం, విజయనగరం (ఆర్వో), విజయనగరం (వెస్ట్) ఉండగా వీటి పరిధిలో నిత్యం రిజిస్ట్రేషన్లు జరిగేవి. కొన్నేళ్లుగా పరిస్థితి మారుతూ వస్తోంది. రిజిస్ట్రేషన్‌లు గణనీయంగా తగ్గిపోవడంతో ఆదాయం కూడా పడిపోయింది. జిల్లాలోని 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నాం. 2021-22 కన్నా, 2022-23లో ఆదాయం తగ్గింది. వీఎంఆర్‌డీఏ పరిధిలోని లేఅవుట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశించిన స్థాయితో సాగక రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం తగ్గింది. నాలుగేళ్లుగా వ్యాపారం ముందుకు సాగడం లేదు. కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోయాయి. నాలాంటి వారు ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకులదీ ఇదే పరిస్థితి. ఈ దుస్థితికి కరోనా ప్రభావం కొంతైతే, ప్రభుత్వ విధానాలు మరో కారణం. గ్రామాలు, నగర శివార్లలో 20 నుంచి 30 ఏళ్ల కిందట వ్యవసాయ భూముల్లో పంచాయతీ అనుమతులతో లే అవుట్‌లు వేశారు. ఇప్పుడు వీఎంఆర్‌డీఏ పరిధిలోకి రావడంతో వీటిని కూడా కన్వర్షన్ చేయాలని నిబంధనలు కఠినతరం చేశారు. నిర్మాణ రంగం కుదేలైపోయింది. బిల్డింగ్ అనుమతుల కోసం 14 శాతం డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తున్నారు.



## కాసులిస్తేనే పనవుతుంది.. వీఆర్వో నిర్వాకం : గ్రామ రైతుల ఆవేదన

ఆత్మకూరు (అనంతపురం) : రైతు భరోసా, పిఎం కిసాన్‌ల డబ్బులు పడాలంటే... వన్ బి కి ఆధార్ లింక్ , వెబ్ లైన్ లింక్ ఉండాలి అనే నిబంధన ఉండటంతో రైతులంతా ఆధార్ లింక్ కోసం వీఆర్వో వద్దకు వెళుతున్నారు. గ్రామ రైతులకు ఆధార్ లింక్ చేయాలంటే... తనకు డబ్బులివ్వాలని లేకపోతే లింక్ చేయబోనని వీఆర్వో తేల్చి చెప్పుతుండటంతో.... గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని తలుపురు గ్రామ రైతులు ప్రజాశక్తితో తమ గోడు వెళ్లబోసుకున్నారు. వీఆర్వో రెవెన్యూ కార్యాలయంలో గత 6 నెలలుగా రెగ్యులర్ రెవెన్యూ తహశీల్దార్ లేనప్పటికీ, మండల పరిధిలోని తలుపురు రెవెన్యూలో పనిచేస్తున్న విఆర్ఓ వన్ బి అడంగలకు ఆధార్ లింక్ కావాలంటే రైతులు డబ్బులు ఇవ్వకుండా పని జరగట్లేదు అని వాపోయారు. రైతు భరోసా కేంద్రంలో రైతు భరోసా పిఎం కిసాన్ డబ్బులు పడాలంటే వన్ బి కి ఆధార్ లింక్, వెబ్ లైన్ లింక్ ఉండాలని నిబంధనలు పెట్టడంతో తామంతా వీఆర్వో చుట్టూ తిరుగుతున్నామనీ కానీ డబ్బులు లేనిదే పనులు జరగట్లేదని గ్రామ రైతులు కంటతడిపెట్టారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వీఆర్వో పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.



## బొబ్బిలి ప్రాంతంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు



బొబ్బిలి : బొబ్బిలి పట్టణ, మండల పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలకు అంతులేకుండా పోయింది. చెరువులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు అనే తేడా లేకుండా పెద్దఎత్తున మట్టిని కొల్లగొడుతున్నారు. మాఫియాను తలపించేలా అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న అపవాదును అధికారులు మూటగట్టుకుంటున్నారు. ఎక్కడా మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకున్న దాఖలాల్లేవు. రాత్రి వేళల్లో యథేచ్ఛగా మట్టి వ్యాపారం సాగుతోంది. అర్ధరాత్రి వేళ కోటి చెరువు ప్రాంతంలో అక్రమ తవ్వకాలపై ఇటీవల స్థానిక న్యాయవాది అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసి అడ్డుకోగలిగారు. గ్రోత్‌సెంటర్‌ను ఆనుకొని ఉన్న స్వామివారి చెరువు, మెట్టవలస, పనుకువలస, ఎం.బూర్జివలస, రామన్నదొరవలస, గొల్లపల్లి, పాతబొబ్బిలి, అప్పయ్యపేట, రంగరాయపురం, గున్నతోటవలస తదితర ప్రాంతాల్లో మట్టి అక్రమ తవ్వకాలు అడ్డూ అదుపులేకుండా సాగుతున్నాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బొబ్బిలి- రామభద్రపురం ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో అనధికారిక లేఅవుట్లు వెలుస్తుండడంతో వాటి అభివృద్ధి కోసం మట్టి అక్రమ తవ్వకాలు పెచ్చుమీరాయి. ఈ వ్యాపారం మూడు పూలు.. ఆరుకాయలుగా సాగుతోంది. అయితే మట్టి కోసం చెరువుల్లో విచక్షణారహితంగా తవ్వేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతలు నీటితో నిండిపోయి ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. పశువుల కాపరులు, పశువులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్ సమీపంలో ఏపీఐఐసీకి చెందిన ఖాళీ భూముల్లో కూడా మట్టి అక్రమార్కులు తడాఖా చూపిస్తున్నారు. టిడ్కో లేఅవుట్‌కు వెళ్లే దారిలో రామన్నదొరవలస గిరిజన భూముల్లో రాత్రి వేళల్లో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై ఏపీఐఐసీ అధికారులు సంబంధిత అధికారులకు, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. నిఘా ఉన్న రోజుల్లో మట్టి తవ్వకాలకు విరామం ఇచ్చి, కొద్ది రోజులు పోయాక మళ్లీ తమ పనిని కానిస్తున్నారు. రంగరాయపురం గ్రామ సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలపై ఇటీవల గనుల శాఖాధికారులు దాడులు చేసి రెండు వాహనాలను పట్టుకొని రూ. 4,400 అపరాధ రుసుం విధించారు. లక్షల రూపాయల్లో మట్టి వ్యాపారం సాగించుకుంటున్న వారికి అడపా దడపా వేల రూపాయల్లో వేసే ఫైన్‌లు ఏమీ కాదని స్థానికులు పెదవివిరుస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా జరుగుతున్న మాట వాస్తవమే. మాకు కూడా సమాచారం ఉంది. ఆర్ఐ, వీఆర్ఓ, పోలీసులతో కూడిన ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి మట్టి అక్రమ తవ్వకాలను కట్టడి చేస్తాం. అనుమతి లేకుండా మట్టి తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన



మచిలీపట్నం : ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలవారీగా జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ , కాంట్రాక్టు ఉద్యోగులకు హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు మట్టిఖర్చులు కూడా ఇవ్వడం లేదని, వెంటనే విడుదల చేయాలన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారని, వారిని తక్షణం రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగంలో చేరిన నాటినుంచి కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతం పెరగలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అన్ని రాయితీలు కల్పించాలన్నారు. ఏపీ అమరావతి జేఏసీ జిల్లా చైర్మన్ తోట వెంకట సతీష్ మాట్లాడుతూ ఉద్యోగులకు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తారీఖన జీతాలు చెల్లించాలన్నారు. 12వ పే రివిజన్ కమిటీని వెంటనే నియమించాలని కోరారు. కాంట్రాక్టు, అవ్నుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతా లు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మంటల్లో చిక్కుకున్న పశుగ్రాసం లారీ.. తప్పిన పెనుప్రమాదం



చిత్తూరు): మండల పరిధిలోని కారకుంటలో విద్యుత్ వైర్లు తగిలి పశుగ్రాసం తరలిస్తున్న లారీలో మంటలు చెలారేగాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో పెనుప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లు తగిలి మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో లారీ మొత్తం మంటలు వ్యాపించాయి. దీంతో వెంటనే పశుగ్రాసం లారీని కింద పడవేయడంతో పెనుప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న కుప్పం ఫైర్ సిబ్బంది కారకుంట గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## నిఘా కెమెరాలపై అవగాహన



మామిడికుదురు:శాంతి భద్రతల పరిరక్షణలో ప్రధాన సెంటర్లలో మెగా కెమెరాలు ఏర్పాటు, వర్తక సంఘాలకు అవగాహన కల్పించడంతో కీలక ఫలితాలు సాధించవచ్చని పి.గన్నవరం నియోజకవర్గ సిఐ ప్రశాంత్ కుమార్ అన్నారు. నగరం ఎస్ఐ జానీ భాషా ఆధ్వర్యంలో పాశర్లపూడి సెంటర్లో సిఐ ప్రశాంత్ వర్తకసంఘాలకు సిసి కెమేరాల ఏర్పాటు ఉపయోగాలపై అవగాహన కల్పించారు. నియోజకవర్గ ప్రధాన సెంటర్లలో మామిడికుదురు, పాశర్లపూడి, పిగన్నవరం ప్రధాన సెంటర్లు, అంబాజీపేట పుల్లేటికుర్రు, ముక్కామల సెంటర్లు, అయినవిల్లి, ముక్తేశ్వరం ప్రధాన సెంటర్లలో నిఘా కెమెరాలు ఏర్పాటు వల్ల దొంగతనాలు, ధర్నాలు, రాస్తారోకోలు సమయాలలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చర్యలు తీసుకునేందుకు నిఘా కెమెరాలు ఏర్పాటుపై వర్తక సంఘాలకు అవగాహన కల్పించారు. నిఘా కెమేరాల ఏర్పాటుపై ప్రజలలో చైతన్యం కలిగించి వాటిని శాంతి భద్రతలు అదుపులో పెట్టేందుకు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఎస్ఐ జానీ బాషా మాట్లాడుతూ ప్రజలు, వర్తక సంఘాలు రహదారి భద్రతా చర్యలలో భాగంగా సహకరించాలని కోరారు.అనంతరం వాహనదారులకు లైసెన్స్ తప్పని సరి అని, సెల్ పోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## పర్యావరణానికి ప్రాణం.. మనుగడకు మూలం

అమ్రాబాద్:జీవజాలానికి, వనాలకు విడదీయరాని సంబంధం ఉంది. అలాంటి అడవులను ప్రజలు తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ.. తమ ఉనికిని తామే ప్రశ్నార్థకం చేసుకొంటున్నారు. దీంతోపాటు సమస్త జీవరాశుల మనుగడనూ ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. పర్యావరణ సమతులాన్ని మంటగలుపుతున్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా వారికి అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నానాటికి తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించింది. నల్లమల అటవీ ప్రాంతంలో సుమారు 2611 చదరపు కిలో మీటర్ల మేర విస్తరించిన అమ్రాబాద్ పులుల అభయారణ్యం జీవ వైవిధ్యానికి నిలయంగా పేరుగాంచింది. ఇక్కడ అరుదైన రకాల వృక్ష, జంతు, పక్షి జాతులు, ఔషధంగా పనికి వచ్చే మూలికలున్నాయి. అయితే మానవాళి చర్యల వల్ల కొన్ని జాతుల జంతు వులు, వృక్షాలు, మొక్కలు అంతరించే దశకు చేరుకొంటున్నాయి. వాటిని సంరక్షించి, అభివృద్ధి పరచి భవిష్యత్తు తరాలకు అందించేందుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది.

పెద్దపులి, మూషిక జింకలు, రేచుకుక్కలు, రేగుల ఎలుగు (హనీ బడ్జర్), నీటి కుక్కల సంతతి మరింతగా పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొం టున్నారు. పెద్ద పులుల రక్షణకు అభయారణ్య ప్రాంతాన్ని అమ్రాబాద్, అచ్చంపేట, నాగార్జున సాగర్ డివిజన్లు, 11 రేంజ్‌లుగా విభజించారు. 210 మంది క్షేత్ర సిబ్బంది, 125 బేస్ క్యాంపు వాచర్లు, 30 మంది టైగర్ ట్రాకర్స్, 15 మందితో రివర్ పార్టీ ఏర్పాటు చేశారు. వీరు వన్య ప్రాణులు, అటవీ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆహారపు గొలుసులో పెద్దపులి అగ్ర భాగాన ఉంటుంది. అవి ఉన్న అడవిలో జీవ వైవిధ్యం సమతులంగా ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొం టున్నారు. నల్లమలలో ఒకప్పుడు పెద్ద సంఖ్యలో ఉన్న పులుల సంఖ్య వివిధ కారణాల వల్ల ఒకానొక దశలో అంతరించే దశకు చేరుకొంది.

## రబీ రైతులను ఆదుకోవాలి: కౌలు రైతు సంఘం

భట్టిప్రోలు : ఈ ఏడాది రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలతో పాటు పసుపు సాగు చెందిన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి అకాల వర్షాలకు గురికాకుండా రాయితీపై టార్పాలిన్ పట్టాలు అందజేయాలని కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా నాయకులు తోడేటి సురేష్ డిమాండ్ చేశారు. కొల్లూరు మండలం అనంతవరం, క్రాప, రావికంపాడు, చినపులివర్రు గ్రామాలలో పర్యటించి రైతులు కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఓ పక్క పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవటం,మరో ప్రక్క సంభవించిన అకాల వర్షంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని అటు రైతులు, ఇటు కౌలు రైతులు సురేష్ ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలరోజుల క్రితం కురిసిన వర్షానికి డెల్టా ప్రాంతంలో అనేక చోట్ల మొక్కజొన్న దెబ్బతిని దిగుబడులు తీవ్రంగా తగ్గిపోయాయన్నారు. దీనికి తోడు పది రోజుల నుండి వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి రోజుకొరకంగా ధరలో కోత విధిస్తూ రైతులను దోసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. లేకుంటే కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పొలాల్లో ఉన్న పంటను కాపాడుకోవడానికి తక్షణం టార్ఫాలిన్ పట్టాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు సిహెచ్ శివరామ కృష్ణ, పోతార్లంక బాజి, గుర్రం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**